# ఈనాడు
# వికారాబాద్

బుధవారం 16 ఆగస్టు 2017 — 16 పేజీలు






వందనం స్వీకరిస్తున్న మహేందర్‌రెడ్డి, దివ్య, అన్నపూర్ణ

# ప్రగతే లక్ష్యం...
# చేరుతున్నాం గమ్యం

- జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం
- పనిచేసిన వారికి ప్రభుత్వ గుర్తింపు
- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి



జెండాను ఎగురవేస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి

వికారాబాద్: వికారాబాద్ పట్టణం న్యూస్‌టుడే:

**ది**ల్లీ నుంచి గల్లీ వరకు మువ్వన్నెల జెండాను సగర్వంగా ఎగురవేస్తున్న ఈ పవిత్రమైన రోజు ఎంతో మంది మహనీయుల త్యాగాల ఫలమంటూ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. తొలుత జాతీయ జెండాను ఆవిష్కరించారు. తర్వాత పోలీసులు, ఎన్సీసీ విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ కార్యకర్తల వందనాన్ని స్వీకరించారు. వేడుకల్లో జిల్లా పాలనాధికారిణి దివ్య దేవరాజన్, ఎస్పీ అన్నపూర్ణ, వికారాబాద్ ఎమ్మెల్యే సంజీవరావు, పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.... బాపూజీ, నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, అంబేద్కర్, సుభాష్‌చంద్రబోష్, భగత్‌సింగ్ వంటి మహాత్ముల త్యాగాలను, ధైర్య, శక్తి, సామర్థ్యాలను గుర్తుచేశారు. తెలంగాణ అవతరించిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ఎనలేని కృషి చేస్తోందని గుర్తుచేశారు. జిల్లాల పునర్విభజన అనంతరం అవతరించిన వికారాబాద్ జిల్లా అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. గ్రామాలను, మండల కేంద్రాలు, జిల్లా కేంద్రంతో కలుపుతూ తారు రోడ్లు వేస్తున్నామన్నారు. విద్య, వైద్యరంగాల బాగుకు సరిపడా నిధులు తెస్తున్నామన్నారు. ఆయన ప్రసంగంలోని ముఖ్య అంశాలు ఇలా ఉన్నాయి....



ఆకట్టుకున్న విద్యార్థినుల ప్రదర్శన

- తెరాస ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత జిల్లాలో రూ.1.44 లక్షల మంది రైతులకు రూ.517.50 కోట్ల రుణ మాఫీ చేశాం. వ్యవసాయాన్ని పండగ చేసే క్రతువులో భాగంగా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ కాకతీయ పథకం ద్వారా 1,207 చెరువుల అభివృద్ధికి కార్యాచరణ రూపొందించాం. ఇప్పటి వరకు 323 పనులు పూర్తి చేశాం.
- జిల్లాలో 1.41 లక్షల మంది మహిళలతో 14,485 స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేశాం. ఈ ఏడాది ఇప్పటివరకు 605 పొదుపు సంఘాలకు రూ.20 కోట్ల వడ్డీ లేని రుణాలు అందించాం. సామాజిక భద్రతలో భాగంగా 1,00,817 మందికి ఆసరా పింఛన్లు అందుతున్నాయి.
- మిషన్ భగీరథ కార్యక్రమంలో రూ.1,187 కోట్ల అంచనా వ్యయంతో శ్రీశైలండ్యాం నుంచి ప్రధాన నీటి వనరుగా మూడు సబ్ సెగ్మెంట్లు మంజూరు చేశాం. ఇప్పటికే పనులు ప్రాంభమయ్యాయి. జిల్లాలో మహిళలు తాగునీటి ఇబ్బందులు అధిగమించేందుకు 2,210 కిలో మీటర్ల పొడవున పైపులైన్ వేయనున్నాం. ఇప్పటి వరకు 1,534 కిలోమీటర్ల **మిగతా 7 లో...**



ఉత్తమ సేవలు అందించినందుకు హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా రాష్ట్ర పురస్కారాన్ని అందుకుంటున్న పీడీ జాన్సన్

# ఇక ప్రయాణ భారం పరార్!

- ‘ఈనాడు’ కథనానికి ‘రోటరీ’ స్పందన
- 130 విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీకి నిర్ణయం

న్యూస్‌టుడే, బషీరాబాద్

**ని**రుపేద విద్యార్థినుల ప్రయాణ భారాన్ని తీర్చేందుకు రోటరీ క్లబ్ ముందుకొచ్చింది. ఈమేరకు హైదరాబాద్ నుంచి బషీరాబాద్ మండలానికి వచ్చిన సంస్థ ప్రతినిధులు మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో తమ నిర్ణయాన్ని ప్రకటించారు. వికారాబాద్ జిల్లా సరిహద్దులో ఉన్న కర్ణాటక రాష్ట్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినులను చదువులో ప్రోత్సహించడంతోపాటు నడుచుకుంటూ వస్తున్న వారికి సౌలభ్యంగా ఉండేలా సైకిళ్లను అక్కడి రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తోందని, ఇక్కడి విద్యార్థినులు అవస్థలు పడుతున్నారంటూ జనవరి 24న ‘ఈనాడు’లో కథనం ప్రచురితమైంది. కథనాన్ని చదివిన తర్వాత రోటరీ క్లబ్ సికింద్రాబాద్ **మిగతా 7 లో...**


ఎన్నాళ్లీ నడక!

- విద్యార్థులకు దూరభారం
- రెండేళ్లుగా అందని రవాణా భత్యం
- సైకిళ్లు ఇచ్చినా మేలు

జనవరి 24న ‘ఈనాడు’లో ప్రచురితమైన కథనం

# గనుల గ్రామాలకు మహర్దశ

- ‘స్వచ్ఛంద’ భాగస్వామ్యంతో సర్వే పూర్తి
- పాలనాధికారిణికి చేరిన నివేదికలు



కార్మికుల కాలనీలో శుద్ధిచేయని నీటినే ఉపయోగిస్తున్న స్థానికులు



కరణ్‌కోట గ్రామం

న్యూస్‌టుడే, తాండూరుగ్రామీణ

**దే**శ విదేశాల్లో పేరుగాంచిన తాండూరు నాపరాయి నిక్షేపాలు కల్గిన గ్రామాలు సమగ్రాభివృద్ధి సాధించనున్నాయి. గనుల ద్వారా సమకూరిన ఆదాయంలో కొంతమేర గ్రామాల్లో విద్య, వైద్యం, తాగునీరు, పారిశుద్ధ్యం, స్త్రీ, శిశు సంక్షేమంలో సౌకర్యాలు కల్పించేందుకు ఖరారు చేశారు. ఈమేరకు ఆయా గ్రామాల్లో కల్పించాల్సిన కనీస సౌకర్యాలపై ప్రణాళికలు సమర్పించేందుకు స్వచ్ఛంద సంస్థలకు బాధ్యతలు అప్పగించారు. అవి రూపొందించిన ప్రణాళికలను ఇటీవల ఉన్నతాధికారులకు నివేదించారు. ఈ నేపథ్యంలో గనుల ఖిల్లాలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలపై ‘న్యూస్‌టుడే’ కథనం...

తాండూరు ప్రాంతంలో నాపరాయి నిక్షేపాల వెలికితీతతో నిత్యం రూ.లక్షల్లో వ్యాపారం సాగుతోంది. ఈక్రమంలో ప్రభుత్వానికి గనుల శాఖ **మిగతా 7 లో...**



తైద పంటకు తుంపర పరికరాలతో నీటి తడులు



రాపోల్ సమీపాన వాడిపోతున్న మొక్కజొన్న



కాతకాయని పంటను చూపుతున్న రైతు

# రాలని చినుకు.. తీరని దిగులు!

☛ పోసుకున్న నారుమళ్లను దున్నేస్తున్న రైతులు

☛ రూ.లక్షల్లో నష్టం ☛ వరి సాగుపై ఆశలు హరీ!

న్యూస్‌టుడే, పరిగి, దౌల్తాబాద్

ఈసారి ఖరీఫ్ రాకముందే వరుణుడికి రైతన్నపై కరుణ కలిగింది. ఇదంతా నిజమని నమ్మిన రైతు సాగుకు సకల యత్నాలు చేశారు. తర్వాత వరుణుడు కొద్దిగా మొహం చాటేశాడు. రైతన్నలు ఆందోళన చెందారు. మళ్లీ వరుణులు నాలుగు చినుకులు కురిపించాడు. రైతన్నలు సంతోషించారు. ఇంకేముంది ఈసారి తప్పకుండా మంచి వర్షాలు పడతాయని, పంటలకు దిగులుండదని ఆశించారు. రోజులు గడిచేకొద్దీ వాన చినుకు బంగారంగా మారింది. వర్షాకాలం ప్రారంభమై సరిగ్గా రెండు నెలలు దాటినా చినుకు చింత ఇంకా తీరలేదు. వేసుకున్న వర్షాధార పంటలు సైతం వాడిపోతున్నాయి. కొన్నిచోట్ల బిందెలు, ట్రాక్టర్ల ద్వారా, తుంపర పరికరాల ద్వారా పైర్లకు నీటిని అందించాల్సిన దుస్థితి నెలకొంది. ఖరీఫ్ సీజన్ ఆరంభంలో వాతావరణ పరిస్థితులు ఆశాజనకంగా ఉండటంతో వరి మినహా ఇతర పంటలన్నీ సాగులోకి వచ్చాయి. కానీ వరుణుని కరుణ లేకపోవడంతో దిక్కుతోచని స్థితిలో రైతులు అల్లాడుతున్నారు. కంటికి రెప్పలా కాపాడుకున్న పంటలు కళ్లముందే పాడవుతుండటంతో బోరుమంటున్నారు.

### భారీ వర్షాల జాడే లేదు

వరుస కరవుతో 4 సంవత్సరాలకుపైగా రైతులు అల్లాడిపోయారు. పంటలు పండక అప్పులపాలై చివరకు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఎట్టకేలకు గత ఏడాది జిల్లా వ్యాప్తంగా మంచి వర్షాలు పండటంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. కాకపోతే పరిగి, కొడంగల్ తదితర ప్రాంతాల్లో మాత్రం కరవు ఛాయలు తప్పలేదు. ఈసారి కూడా వర్షాలు బాగుంటాయని వాతావరణ నిపుణులు పేర్కొనడంతో రైతులు ఎంతో సంతోషించారు. తీరా చూస్తే జిల్లా మొత్తంగా ఎక్కడా భారీ వర్షాలు పడి చెరువులు, కుంటలు నిండలేదు. రోజురోజుకు ఎండలు మండుతున్నాయి. ప్రధానంగా జొన్న, తైదలు (రాగి), మొక్కజొన్న పంటలు దెబ్బతింటున్నాయి. వర్షాభావం కారణంగా భూగర్భజలాలు అంతకంతకూ పడిపోతున్నాయి. వరుణునిపై ఆశతో జిల్లా వ్యాప్తంగా బోర్లు, సాగునీటి వనరుల కింద రైతులు వరి నారుమళ్లను పోసుకున్నారు. కానీ పరిస్థితులు భిన్నంగా మారడంతో వరి సాగుపై క్రమేపి ఆశలు కోల్పోవాల్సి వస్తోంది. నెల రోజుల క్రితం పోసుకున్న నారుమళ్లన్నీ కొన్నిచోట్ల ఎండిపోగా చేయి దాటిన చోట వాటిని దున్నేయడం, పశువులకు వదిలేయడం వంటివి చేస్తున్నారు. వికారాబాద్, పరిగి, తాండూరు, కొడంగల్ నియోజకవర్గాల పరిధిలో 1,73,760 హెక్టార్ల విస్తీర్ణంలో సాధారణ సాగు ఉండగా గత నెల వరకు సుమారు 1,55,720 హెక్టార్ల వరకు పంటలు సాగులోకి వచ్చాయి. వరుణుడి కరుణ కోసం జిల్లాలో ప్రజలు పూజలు చేస్తున్నా ఫలితాలు కనిపించడంలేదని రైతులు వాపోతున్నారు. అదను మించితే చివరకు అప్పులే మిగులుతాయని మళ్లీ పాత కష్టాలే మొదలవుతాయని ఆందోళన చెందుతున్నారు..



నర్సాపూర్‌లో పంటను మేకలతో మేపుతున్న రైతు

### ముదురుతున్న నారుమళ్లు

జిల్లా వ్యాప్తంగా 13,230 హెక్టార్ల విస్తీర్ణంలో వరి సాగు కావాల్సి ఉండగా జులై మొదటి వారం వరకు దాదాపు 2వేల హెక్టార్లలో నారుమళ్లను పోసుకున్నారు. ఆ తరువాత మళ్లీ బోర్ల కింద మడులను సిద్ధం చేసుకున్నారు. వాస్తవానికి 20 నుంచి 30 రోజుల వ్యవధిలో ఉన్న లేత నారును వేసుకోవడం శ్రేయస్కరం. ఇలా చేయడం ద్వారా నారు పిలకలు అధికంగా పెట్టి ఎక్కువ దిగుబడికి ఆస్కారముంది. ముదురు నార్లతో దిగుబడులపై గణనీయంగా ప్రభావం పడుతుంది. కొద్దిపాటి నీటి వసతి కలిగిన రైతులు ఇంటి అవసరాల కోసం సాగు చేస్తుండగా మిగతాది పశువులకు మేతగా వదిలేస్తున్నారు.

★ వికారాబాద్, తాండూరు నియోజకవర్గాల పరిధిలో పంటలు కొంత ఆశావహంగా ఉన్నా పరిగి, కొడంగల్ నియోజకవర్గాల పరిధిలోని గ్రామాల్లో దెబ్బతింటున్నాయి. చెల్కనేలల్లో ఉన్న పంటలు చేతికందకుండా పోయాయి. పెసర పంట మొగ్గ దశలో ఉండగా రెండు తడులు నీరందితే దిగుబడులు బాగా వచ్చేదని రైతులు పేర్కొంటున్నారు.

★ ఎకరా సాగుకు రూ. 2వేలకు పైగా వెచ్చించి నారుమళ్లను సిద్ధం చేసుకున్న రైతులు చివరకు సాగు లేక లక్షలాది రూపాయలను నష్టపోవాల్సి వచ్చింది. మొక్కజొన్న కండెలు పాడవుతున్నాయి. గతేడాది కూడా ఇదే పరిస్థితులతో జిల్లా వ్యాప్తంగా కోట్లాది రూపాయల పంట పాడైంది. కనీసం ఇప్పుడైనా భారీ వర్షాలు కురిస్తేనే కొంతైనా ప్రయోజనం కలుగుతుందని పలువురు రైతులు అభిప్రాయపడుతున్నారు.

**ఆలస్యపు వరి నాట్లు వద్దు**

**- నగేష్‌కుమార్, వ్యవసాయ, సహాయ సంచాలకులు**

ఆలస్యంగా వరి నాట్లు వేయడంతో పెద్దగా ఉపయోగం ఉండదు. ముదిరిన వరి నాట్లతో పెట్టుబడి వ్యయం అధికంగా ఉంటుంది. ఆశించిన పిలకలు రాకపోగా దిగుబడులు పడిపోతాయి. శాస్త్రీయంగా అయితే 20రోజుల్లో ఉన్న నారును నాట్లు వేసుకోవడం అన్ని విధాలా మంచిది. ప్రతికూల పరిస్థితుల్లో సాగు చేయడం కన్నా ఇతర పంటలను పండించుకోవడం మేలు.

### పెసర పంటకు అపార నష్టం..

ఈ సంవత్సరం మొదట్లో ఆశాజనకంగానే వర్షాలు కురిసినా తరువాత మోహం చాటేయడంతో వర్షాధార పంటలుగా సాగు చేసిన పెసర, మినుము పంటలపై తీవ్ర ప్రభావం చూపింది. ఈ ఏడాది పంటల సాగులో మార్పు చేపట్టి పెసర, మినుము పంటలను సాగుచేశారు. పంట పూత, పిందె దశలో ఉన్న సమయంలో వరుణుడు కరుణించకపోవడంతో పంట ఆశించిన స్థాయిలో రావడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెరిగిన పెట్టుబడులు, కూలీల కొరతను అధిగమించి పంటలు సాగు చేసినా ప్రకృతి వైపరీత్యాలతో కోలుకోని దెబ్బ తీసిందన్నారు. పంటను కోయలేక పశువులు, మేకలతో మేపుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

**మాకు నిరాశే మిగిలింది**

**- నర్సిములు, రైతు, నర్సాపూర్**

ఎకరన్నర వ్యవసాయ పొలంలో పెసర సాగు చేపట్టాను. అందుకు పెట్టుబడి కింద రూ.8 వేలకుపైగా ఖర్చు పెట్టాను. పంట మధ్య దశలో వర్షాలు లేకపోవడంతో పంట కాపుదలకు రాలేదు. పొలం మొత్తం ఏరితే 10 కిలోల ధాన్యం కూడా చేతికి రాలేదు. ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలి.

**పంట మార్చినా ఫలితం లేదు..**

**- చంద్రప్ప, రైతు, దౌల్తాబాద్**

గతేడాది మూడు ఎకరాల్లో కంది పంట సాగుచేపట్టాను. చివర్లో వర్షాలు లేకపోవడంతో కందిపంట పూర్తిగా ఎండిపోయింది. దీంతో పెట్టుబడులు సైతం పైబడ్డాయి. ఈ ఏడాది అలాంటి నష్టం వాటిల్లకుండా మూడు ఎకరాల్లో పెసర విత్తుకుంటే వర్షాలు లేక ఇలా కాతకాయకుండానే ఎండి పోయింది. ఏటా ఇలాంటి నష్టాలే మిగులుతున్నాయి.

## భాజపా బీసీ మోర్చా అసెంబ్లీ నియోజకవర్గాల సమావేశాలు 16 నుంచి

**కాచిగూడ, న్యూస్‌టుడే:** నగరంలో భాజపా బీసీ మోర్చాను మరింత బలోపేతం చేయడానికి ఈ నెల 16 నుంచి 20 వరకు అసెంబ్లీ నియోజకవర్గాలవారీగా సమావేశాలను నిర్వహించనున్నట్లు మోర్చా నగర అధ్యక్షుడు సి.వినోద్‌యాదవ్ తెలిపారు. 15 అసెంబ్లీ నియోజకవర్గాలకు కన్వీనర్లను నియమించి నూతన కమిటీలను త్వరలోనే ప్రకటిస్తామని చెప్పారు. మంగళవారం కాచిగూడ చప్పల్‌బజార్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో భాజపా బీసీ మెర్చా రాష్ట్ర అధ్యక్షుడు కాటం నర్సింహయాదవ్, ఉపాధ్యక్షుడు సదానంద్ ముదిరాజ్, కార్యదర్శి సత్యనారాయణగౌడ్, సిద్దార్థ, నగర ప్రధాన కార్యదర్శులు దశరథలక్ష్మి, లక్ష్మణ్, అశోక్, పవన్ తదితరులతో కలిసి ఆయన మాట్లాడారు. నగరంలో డివిజన్, నియోజకవర్గం స్థాయిలో బీసీ మోర్చా కమిటీల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బీసీ వర్గానికి చెందిన నరేంద్రమోదీని ప్రధాని చేసిన ఘనత భాజపాకే దక్కుతుందన్నారు.



మాట్లాడుతున్న భాజపా బీసీ మోర్చా రాష్ట్ర, నగర అధ్యక్షులు నర్సింహయాదవ్, వినోద్‌యాదవ్

## అనుమానాస్పద స్థితిలో బాలిక ఆత్మహత్య

**జహనుమా, న్యూస్‌టుడే:** అనుమానాస్పద స్థితిలో ఓ బాలిక ఆత్మహత్య చేసుకున్న సంఘటన రెయిన్‌బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి జరిగింది. స్టేషన్ సెక్టార్ ఎస్సై గోవిందుస్వామి తెలిపిన వివరాల ప్రకారం... యాకుత్‌పురా సెగ్మంట్ ఎస్‌ఆర్‌టీ కాలనీ బస్తీకి చెందిన సయ్యద్ అబ్దుల్ సయిద్ కుమార్తె సయ్యదా ఖతీజా ఫాతిమా (14) స్థానికంగా ఓ ప్రైవేటు పాఠశాలలో చదువుతోంది. సోమవారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కొద్దిసేపటి తరవాత గమనించిన తల్లిదండ్రులు కిందికి దించి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే బాలిక మృతి చెందిందని వైద్యులు ధ్రువీకరించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని మరణోత్తర పరీక్ష నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతి వెనుక బలమైన కారణాలు ఉన్నాయని, పోస్టుమార్టం నివేదిక వచ్చిన తరవాతే అసలు విషయాలు వెలుగులోకి వస్తాయని పోలీసులు భావిస్తున్నారు.

## మెడికల్ సీట్ల పేరుతో మోసానికి యత్నం

### ఇద్దరిని అరెస్టు చేసిన పోలీసులు

**జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే:** మెడికల్ సీట్లు ఇప్పిస్తామంటూ మోసానికి యత్నించిన ఇద్దరిని జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. దిల్లీ నుంచి ఓ సంస్థ పేరుతో నగరానికి వచ్చిన వీరు రెండు రోజులుగా విద్యార్థులకు మెడికల్ సీట్లు ఇప్పిస్తామంటూ నమ్మిస్తూ డబ్బులు వసూలు చేసే ప్రయత్నం చేశారు. ఈ నేపథ్యంలోనే ఓ ఛానెల్‌తో కలిసి పోలీసులు దాడి చేసి ఆ ఇద్దరిని అరెస్టు చేశారు. జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ సామల వెంకటరెడ్డి కథనం ప్రకారం.. రామంతాపూర్ ప్రాంతానికి చెందిన సత్యానారాయణ కుమార్తె నీట్ పరీక్షలో అర్హత సాధించింది. ఎంబీబీఎస్‌లో చేరేందుకు ప్రయత్నిస్తోంది. ఈ సమాచారం తెలుసుకున్న దిల్లీలోని సత్యసాయి ఎడ్యుకేషనల్ సెంటర్ పేరు చెప్పుకొని మహేంద్రసింగ్ ఎదువంశీ అనే వ్యక్తి సత్యనారాయణను చరవాణిలో సంప్రదించారు. మెడికల్ సీటు కోసం ప్రయత్నిస్తున్న విషయాన్ని ప్రస్తావిస్తూ తాము సీటు ఇప్పిస్తామంటూ తెలియజేశారు. ముందుగా రూ.2లక్షలు చెల్లించాలని, సీటు వచ్చిన తరువాత రూ.20లక్షలు చెల్లించాలని సూచించారు. ఎన్నారై కోటా కింద లేదా మంత్రిత్వ కోటా కింద ఈ సీట్లు ఇప్పిస్తామంటూ నమ్మించారు. ఇందుకు దిల్లీకి రావాలంటూ సత్యనారాయణకు సూచించారు. సత్యనారాయణ ఆసక్తి చూపకపోవడంతో ఇద్దరు ప్రతినిధులు పుష్కర్ పాండే(28), వినోద్‌సింగ్(30)లు రెండు రోజుల క్రితం నగరానికి చేరుకున్నారు. పుష్కర్ పాండే బంజారాహిల్స్‌లోని ఒక హోటల్‌లో, వినోద్‌సింగ్ జూబ్లీహిల్స్ రోడ్ నెం. 36లోని హవేలి హోటల్‌లో దిగారు. సత్యనారాయణను జూబ్లీహిల్స్‌కు రావాల్సిందిగా సూచించారు. వీరి వ్యవహారశైలిపై అనుమానం వచ్చిన సత్యనారాయణ ఓ టీవీ ఛానెల్‌తోపాటు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఆ ఇద్దరినీ అరెస్టు చేశారు. హైదరాబాద్‌లో ఇలా చాలా మంది విద్యార్థుల తల్లిదండ్రులను వీరు ఫోన్‌లో సంప్రదించారని, వారి వద్ద నుంచి రూ. 2లక్షలు ముందుగా తీసుకొని వారిని నమ్మించడానికి ఖాళీ చెక్కులను ఇస్తామని చెప్పారని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. సత్యనారాయణ ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.

# బడికి సహకరించు... పారిశుద్ధ్య ప్రాకారం నిర్మించు

**● పాఠశాలల శుభ్రతకు మాధవరెడ్డి సంస్థ సహకారం ● ఇక్కడా దాతలు ముందుకు వస్తే ప్రయోజనం**



స్వయంగా ఓ పాఠశాలలో శుభ్రం చేసున్న ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి

న్యూస్‌టుడే, కుల్కచర్ల

● పుట్టపహాడ్ ఉన్నత పాఠశాలలో మొత్తం 380 మంది విద్యార్థులు. ఇందులో 170 మంది బాలికలు ఉన్నారు. గతంలో రెండు మరుగుదొడ్ల నిర్మాణం జరిగితే ఉపయోగంలోకి లేకుండా పోయాయి. రెండేళ్ల క్రితం నాలుగు కడితే అవి కూడా ఉపయోగంలోకి రాకుండానే పోయాయి. రెండు మూత్రశాలలు ఉన్నా అవి ఉపయోగకరంగా లేవు. దీంతో బాలురు అంతా పాఠశాల బయటకు వెళ్తున్నారు. ఎలాగోలా బాలికలు పాఠశాల ఆవరణలోనే ఉన్నా వాటిని విధిలేని పరిస్థితుల్లో ఉపయోగించుకుంటున్నారు. నీటి సౌకర్యం లేకపోవడంతో పారిశుద్ధ్య కార్మికుడు మాత్రం బయట నుంచి బిందెలలో నీటిని తీసుకువస్తున్నా అవసరమైన నీటి సరఫరాను చేయలేని పరిస్థితి. దీంతో ప్రయోజనం లేకుండా పోతోంది.

● కుల్కచర్ల మండలంలో 88 పాఠశాలల్లో 88 మంది పారిశుద్ధ్య కార్మికులు ఉన్నారు. వీరికి నెల రూ.2 వేల వేతనాన్ని ప్రభుత్వం అందిస్తోంది.

● అరకొర వేతనంతో వారు పూర్తి స్థాయిలో సేవలను అందించడం లేదు. వీరిపై పర్యవేక్షణ సైతం సక్రమంగా ఉండటం లేదు. నీటి కొరత వేధిస్తోంది. దీంతో విద్యార్థులు లఘుశంకకు పాఠశాల సమీప ప్రదేశాలకు వెళ్లాల్సి వస్తోంది.

● ప్రధానంగా బాలికలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



ఇదిగో వాహనంలో ఏర్పాట్లు

అవసరమైన వెంటనే పాఠశాల ఆవరణలో తగిన సౌకర్యం లేకపోవడం వల్ల వాయిదా వేసుకుంటున్నారు. మళ్లీ ఇళ్లకు వెళ్లేంత వరకు ఓపికపడుతున్నారు. తద్వారా వారి ఆరోగ్యంపై ప్రభావం చూపుతోంది.

● ముజాహిద్‌పూర్ ఉన్నత పాఠశాలకు లింగంపల్లి, పటేల్‌చెరువుతండా, పెద్దఎల్కిచర్ల, రాంరెడ్డిపల్లి గ్రామాల నుంచి విద్యార్థులు హాజరవుతారు. సరాసరి రెండు కిమి దూరంపైనే దూరం ఉంటుంది. పుట్టపహాడ్‌కు అనంతసాగర్, అంతారం, గాధిర్యాల్‌తో పాటు సమీప గిరిజన తండాల విద్యార్థులు, చౌడాపూర్‌కు సమీపానే ఉన్న మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ముష్టిపల్లి, జాకారం తదితర గ్రామాల నుంచి వస్తుంటారు. ఇలా కిమీ దూరం నడిచి వచ్చిన విద్యార్థులకు పాఠశాల ఆవరణలో కనీస అవసరాలు తీర్చుకునే పరిస్థితి లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి సమస్యలు జిల్లా వ్యాప్తంగా ఉన్నాయి. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి వీటి నిర్వహణ బాధ్యతలను చేపట్టడంతో పాటు విద్యార్థుల్లో స్వచ్ఛ భారత్ ఆలోచనను పెంపొందించడం కూడా ప్రధానం. దీనివల్ల మంచి ప్రయోజనం ఏర్పడుతుంది. మూత్రశాలలు, మరుగుదొడ్లను ఉపయోగించుకునేందుకు వీలుంది. అవసరమైన చోట్ల కొత్త వాటిని నాణ్యతతో నిర్మించాల్సిన అవసరం ఉంది.

## కొన్ని చోట్ల మెరుగు..

కుల్కచర్ల, దోమ మండలం దాదాపూర్ వంటి పలు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు తగిన శ్రద్ధ వహిస్తుండటంతో సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. తద్వారా విద్యార్థులు కనీస అవసరాలను తీర్చుకుంటున్నారు. మిగతా పాఠశాలల్లోను నిర్వహణపై స్థానికంగా కొంత శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంది. జిల్లాలోని 60 శాతం పాఠశాలల్లో నీటి సౌకర్యాన్ని కల్పించాల్సి ఉంది. దీనికి తోడు దాతలు స్పందించి స్వచ్ఛ తెలంగాణలో భాగస్వాములు కావలసిన అవసరం ఉంది.

## ఆ స్ఫూర్తిని అందుకుంటే...

చేవెళ్ల ఎంపీ స్వయంగా ముందుకు వచ్చి పారిశుద్ధ్య నిర్వహణ ప్రాధాన్యాన్ని వివరిస్తూ ఆచరణలో చేయించి చూపుతున్నారు. దీన్ని స్ఫూర్తిగా తీసుకుని జిల్లాలోని మిగతా ప్రాంతాల్లోను దాతలు ముందకు వచ్చి ఆయా పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణకు తగిన ప్రాధాన్యం ఇస్తే ఎంతో మందికి మేలు చేకూరుతుందని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. జిల్లా వ్యాప్తంగా 1075 పాఠశాలలు ఉన్నాయి. 1.22లక్షల విద్యార్థులు ఉన్నారు. సగానికిపైగా పాఠశాలలకు నీటి వసతి లేదు. మరో వైపు ఉన్న నిర్మాణాలు నాణ్యతగా జరగకపోవడం వల్ల కొద్దిరోజులకే దెబ్బతిన్నాయి. మరికొన్ని చోట్ల ఉన్నా నీటి సౌకర్యంలేదు. ఉపయోగంలో ఉన్నా సరిపడా లేవు. ఇలా అడుగడుగునా సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రధానంగా నిర్వహణ, నీటి వసతిపై ముందుగా దృష్టిని నిలపాల్సిన అవసరం ఉంది. చేవెళ్ల పార్లమెంటు సభ్యులు విశ్వేశ్వర్‌రెడ్డి అందిస్తున్న సేవలను స్ఫూర్తిగా తీసుకుని మిగతా ప్రాంతాలలోను దాతలు ముందుకు రావడం ద్వారా వేలాది మంది విద్యార్థులకు మేలు చేకూరుతుందని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.

## అలవాట్లలో మార్పు వస్తుంది

ప్రతి రోజు పాఠశాలలకు ప్రత్యేకంగా వాహనాలు వచ్చి వాటిని వినియోగించుకునే పరిస్థితిని కల్పిస్తోంది. దీని వల్ల విద్యార్థులు బయటకు వెళ్లకుండా వీటిని వినియోగించే అలవాటు పెంపొందుతోంది. చేతులను శుభ్రం చేసుకోవడం కూడా అలవడుతుంది. అలాగే తమ తమ ఇళ్లలో కూడా ఇలాంటి అలవాటును చేసుకోవచ్చు. మూత్రశాలలు, మరుగుదొడ్డిని ఉపయోగించుకుంటారు. తద్వారా స్వచ్ఛ తెలంగాణ ఏర్పడుతుంది. ఇదే లక్ష్యంతో జస్టిస్ కొండా మాధవరెడ్డి సంస్థ కొనసాగుతోంది

– సంస్థ జిల్లా ఇన్‌ఛార్జి రాములు

## మాధవ రెడ్డి సంస్థ తోడ్పాటు



పరిశుభ్రతను పెంచాలనే లక్ష్యంత చేవెళ్ల ప్రాంతంలో ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి.. జస్టిస్ కొండా మాధవ రెడ్డి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సేవలను అందిస్తున్నారు. ఆయన స్వయంగా ఓ పాఠశాలలో మురగు దొడ్డిని శుభ్రం చేసిన సంఘటన గతంలో చోటుచేసుకుంది. తన వంతుగా గతేడాది నుంచి ప్రత్యేకంగా రెండు వాహనాలను ఏర్పాటు చేశారు. అందులో మరుగుదొడ్లను, మూత్ర శాలలను శుభ్రం చేసేందుకు ప్రత్యేకంగా ఓ వ్యక్తి ఉంటాడు. ప్రతి రోజు కనీసం 30 పాఠశాలలు తిరిగి వాటి నిర్వహణను చేపడుతూ ఇతరులకు స్ఫూర్తినిస్తున్నారు.

# ఘనంగా బాలగోకులం వేడుకలు



వెండి బహుమతిని మెడలో వేస్తున్న న్యాయవాది టి.రాములు

**కొడంగల్:** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా మంగళవారం కొడంగల్ పట్టణంలోని కేశవస్వామి ఆలయంలో బాలగోకులం వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి చిన్నారులను తెచ్చిన తల్లిదండ్రులు శ్రీకృష్ణ వేషధారణలో ముచ్చటగా అలంకరణ చేసి తీసుకొని వచ్చి పోటీలో ప్రదర్శించారు. ఇందులో మొత్తం 20 మంది పాల్గొనగా ఇందులో అచ్చుకట్ల అరుణ, లోకుర్తి ఇమ్రాని, ఆసిత, విజ్ఞేష్, పాతకొట్ల భవాని కృష్ణ, శ్రీకర్, మాన్వీసింగ్, మాస్టిక్‌లను విజేతలుగా ఎంపికచేశారు. వారికి వెండి పతకాలను బహూకరించారు. అలాగే శ్రీకృష్ణ భగవానుని తొట్ల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అక్కి ఎంకోబాచారి, అక్కి శ్రీనివాసమూర్తి, విశ్రాంత ఉపాధ్యాయులు నరహరివాశిష్ట, మురారి, జయతీర్థచారి, కిట్టుస్వామి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

**కోస్గి, న్యూస్‌టుడే:** పట్టణంలోని రామాలయం కూడలివద్ద శ్రీవాణి విద్యా మందిర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిపారు. గోపికలు, శ్రీకృష్ణుని వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు కోలాటాలు ఆడుతూ ఆటపాటలతో నృత్యాలు చేస్తూ అలరించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుని వేషధారణలో చిన్నారులు ఉట్లు పగలకొట్టడం పలువురిని మంత్రముగ్ధుల్ని చేసింది. విద్యార్థులు ఉట్లు కొడుతూ ఉల్లాసంగా వేడుకలు జరిపారు.



బాలగోకులంలో గెలుపొందిన చిన్నారులు

పరిగి

## సాంకేతిక బోధకులను నియమించాలి

పూడూరు: ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ విద్యను అందుబాటులోకి తేవాలని ఉపాధ్యాయ సంఘం నాయకులు రాఘవేందర్ పేర్కొన్నారు. పాఠశాలల్లో కంప్యూటర్‌లు ఉన్నప్పటికీ గత కొన్నేళ్లుగా బోధకులు లేకపోవటంతో నిరుపయోగంగా ఉన్నాయని, విద్యార్థులకు సాంకేతిక విద్య అందడం లేదని వాపోతున్నారు. ఉన్నతాధికారులు దృష్టి సారించి అందుబాటులోకి తేవాలని ఆయన కోరారు.

## మొక్కల సంరక్షణ చేపట్టాలి

చన్‌గోముల్(పూడూరు): మొక్కల సంరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని క్షేత్ర సహాయకుడు మధుసూదన్‌గౌడ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని చన్‌గోముల్‌లో ఉపాధిహామీ ద్వారా చేపట్టిన మొక్కలను పరిశీలించారు. గ్రామంలో 40 వేల మొక్కలను నాటేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. రైతులు పొలంగట్ల మధ్య నాటేందుకు ముందుకు వస్తున్నారని చెప్పారు. పండ్లు, నీడను ఇచ్చే ఇతర రకాల మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

# సమస్యలు ఇలా... పరిష్కరించకుంటే ఎలా...!


ఇండోర్ స్టేడియం


ఇదిగో లోపల వంట

## వంటషెడ్డు నిర్మించండి సారూ...!

**కుల్కచర్ల, న్యూస్‌టుడే:** కుల్కచర్ల మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో వంట షెడ్డు నిర్మాణాన్ని చేపట్టకపోవడంతో మధ్యాహ్న భోజనం తయారీ అక్కడే ఉన్న ఇండోర్ స్టేడియంలోనే జరుగుతోంది. ఇండోర్ స్టేడియాన్ని నాలుగు సంవత్సరాల క్రితం నిర్మించారు. అప్పటి నుంచి ఉదయం వేళ స్థానిక క్రీడాకారులు ఉదయం వేళ షటిల్ ఆడుతున్నారు. స్టేడియం సైతం ఇంకా అసంపూర్తిగానే ఉంది. అయినా క్రీడాకారులే సొంతంగా లైట్లను వేయించుకుని ఆడుతున్నారు. కాగా విద్యార్థులకు మధ్యాహ్నభోజనం వంట ఇందులోనే చేయడం వల్ల లోపలి భాగం పొగచూరుతోందని, దీనివల్ల నల్లగా మారే వీలుందని పలువురు క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు ఆరు బయట ఈ వర్షాకాలంలో వంట చేయడానికి వీలు కాదు. విధిలేని పరిస్థితుల్లో వంట ఇందులోనే చేస్తున్నారని మరో పక్క అధికారులు పేర్కొంటున్నారు. ఈ పాఠశాలకు వంట షెడ్డు నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## మురికి కాలువ లేక అపరిశుభ్రత తీవ్రం

కుల్కచర్ల: మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాకు సమీపంగా తెలంగాణ గ్రామీణ బ్యాంకు ముందు నుంచి నిర్మించాల్సిన మురికి కాలువ నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోయింది. సంవత్సర కాలంగా అక్కడ నివశిస్తున్న కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయి. ఎనిమిది నెలల క్రితం పరిగి శాసన సభ్యులు రాంమోహన్‌రెడ్డి తన కోటా కింద ఈ కాలువ నిర్మాణానికి నిధులను మంజూరు చేసి పనులను కూడా ప్రారంభించారు. కాలువను తవ్వి వదిలేశారు. నిర్మాణం మాత్రం ముందుకుసాగడం లేదు.

నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని పలుమార్లు స్థానికంగా చర్చకు వచ్చింది. ప్రజాదర్బార్‌ను అధికారులకు ఫిర్యాదులు అందాయి. కాలువ నిర్మాణానికి తగిన విధంగా అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. రాత్రి వేళలో దోమల బెడద వల్ల ఉండలేకపోతున్నామని, నిద్ర కరువవుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో పక్క మురికి నీరు నిల్వ ఉంటున్నందున పందుల సంచారం బాగా పెరిగింది. ఈ కాలువకు సమీపంగానే ప్రయివేటు పాఠశాల కొనసాగుతోంది. వందలాది మంది చిన్నారులు ప్రతి రోజు పాఠశాలకు వచ్చి వెళుతుంటారు. దోమల వల్ల విద్యార్థులకు అనారోగ్యం సంభవించే అవకాశం ఉందని మరో వైపు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుత సీజన్‌లో మురికి నీరునిల్వ ఉండకూడదని, తగిన జాగ్రత్తలు అవసరమని వైద్య ఆరోగ్య శాఖ, సంబంధిత అధికారులు పేర్కొంటున్నారు. క్షేత్ర స్థాయిలో పరిస్థితులు మరోలా ఉన్నాయి. కనీసం ఇప్పటికైనా అధికారులు స్పందించి అర్ధాంతరంగా ఆగిన మురికి కాలువ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.


గ్రామీణ బ్యాంకు సమీపంలో మురికినీటితో నిండిపోయిన కాలువ

## స్వాతంత్ర్య వేడుకల్లో గిరిజన నృత్యాలు


నృత్యాలు ప్రదర్శించిన బాలికలు

కుల్కచర్ల గ్రామీణ: బండవెల్కిచర్ల ఆశ్రమ పాఠశాల బాలికలు వికారాబాద్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గిరిజన నృత్యాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ వరలక్ష్మీ మాట్లాడుతూ... ఉన్నతాధికారుల సూచన మేరకు పాఠశాలకు చెందిన 20 మంది బాలికలను నృత్యాలు ప్రదర్శించాలని సూచించారన్నారు. గిరిజన నృత్యాలు ప్రదర్శించిన బాలికలు మంత్రి మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. వేడుకల్లో మంచి ప్రదర్శన చూపినందుకు బాలికలను ప్రిన్సిపల్ అభినందించారు. బాలికలు అన్ని రంగాల్లో రాణించేందుకు ప్రత్యేక శిక్షణలు ఇస్తున్నామని ఆమె వివరించారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

కుల్కచర్ల గ్రామీణ, న్యూస్‌టుడే: గిరిజనులను ఆదుకోడానికి తెరాస ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని తెరాస పొలిట్‌బ్యూరో సభ్యుడు హరీశ్వర్‌రెడ్డి అన్నారు. ముజాహిద్‌పూర్ గ్రామానికి చెందిన తుల్జారాం అనే వ్యక్తి గుండెపోటుతో చనిపోవడంతో ఆయన కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గిరిజనుల అభివృద్ధి దిశగా ముందుకు పోతున్నామని, తాండాలలో నీటి సౌకర్యం, రోడ్డు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులను కోరామన్నారు. ఈ కార్యక్రమంలో ఎబీబీఎస్ఎస్ అధ్యక్షుడు రవీందర్‌నాయక్, కుల్కచర్ల ఎంపీటీసీ క్రిష్ణయ్య, తెరాస నాయకులు రాజు, అనంతయ్య, ఆంజనేయులు, శ్రీనివాస్, వెంకటేష్, పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ నిర్వహణపై కాలయాపన తగదు

కుల్కచర్ల గ్రామీణ, న్యూస్‌టుడే: డీఎస్సీ నిర్వహణపై కాలయాపన తగదని బీఈడీ, డీఈడీ విద్యార్థి సంఘాల నాయకులు వెంకట్, రాములు, రామస్వామి కోరుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉపాధ్యాయ, ఉద్యోగ నియామకాలపై హైకోర్టు స్పందించినా కూడా ప్రభుత్వం ఏ మాత్రం స్పందించడం లేదన్నారు. ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నా కూడా ప్రభుత్వం నియామకాలను ఎందుకు చేపట్టడం లేదో అర్థం కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భారీ సంఖ్యలో ఖాళీలు ఉన్నా కూడా కేవలం 9వేల ఖాళీలను చూపిస్తున్నారని, దీంతో ఎన్నో సంవత్సరాలుగా ఆశగా ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు నిరాశే మిగులుతుందని పేర్కొన్నారు. డీఎస్సీపై కాలయాపన చేస్తూ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడరాదన్నారు. అంతేకాకుండా కొత్త జిల్లాల ప్రకారమే డీఎస్సీని నిర్వహించాలని, హైకోర్టుకు సూచించిన సమయం ప్రకారమే డీఎస్సీని నిర్వహించాలని వారు కోరారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకోవడం తగదని, ప్రభుత్వంపై ప్రజలు ఎంతో ఆశతో ఉన్నారన్నారు. పిల్లలకు చదువులు చెప్పే అవకాశం ఇవ్వాలన్నారు.

## కార్మికుల సంక్షేమానికి కృషి


టీఎంయూలో చేరిన కార్మికులు

**పరిగి, న్యూస్‌టుడే:** కార్మికుల సంక్షేమానికి నిరంతరం పాటుపడతామని ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ డిపో కార్యదర్శి జె.ఆర్.ప్రసాద్ అన్నారు. డిపోకు చెందిన ఎంప్లాయిస్ యూనియన్ కార్మికులు స్వచ్ఛందంగా మజ్దూర్ యూనియన్‌లో చేరడంతో పూలమాలలు వేసి వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ... కార్మికులు సంఘటితంగా ఉంటేనే సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు జి.మల్లయ్య, కె.సురేష్, బి.వి.కుమార్, ఎంహెచ్.సిద్ధిఖి, షంషోద్దీన్, జంగయ్య, విశ్వనాథ్‌గౌడ్, ఎస్‌జెఎం.రెడ్డి, ఖాజా, శ్యాం, శ్రీనివాసులు, జాఫర్, వెంకటన్న, కె.బ్రహ్మయ్య, అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాకు అవమానం

**పరిగి, న్యూస్‌టుడే:** శిలువ ఉన్న ఇనుప పైపునకు జండాను ఎగురవేసి అవమానించారన్న ఆరోపణపై పరిగి పోలీసులు మంగళవారం సాయంత్రం కేసు నమోదు చేశారు. ఎస్సై క్రిష్ణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పరిగి పట్టణంలోని యేసు స్నేహ నిలయంలో శిలువతో ఉన్న ఇనుప పైపుకు జాతీయ జెండాను కట్టారు. అలాగే ఆవిష్కరించడంతో కొందరు విషయాన్ని మధ్యాహ్న సమయంలో గుర్తించారు. దీంతో స్థానికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# మరింత బాధ్యత పెరిగింది

కుల్కచర్ల, న్యూస్‌టుడే: హరితహారం నిర్వహణతో పాటు ఉపాధిహామీ పథకాన్ని మండలంలో ఆశించిన విధంగా ముందుకు తీసుకుపోవడాన్ని ప్రభుత్వం గుర్తించి ప్రశంసాపత్రాన్ని అందజేయడం సంతోషకరమని కుల్కచర్ల ఇన్‌చార్జి ఎంపీడీఓ సురేష్‌బాబు, ఈజీఎస్ ఏపీఓ మల్లికార్జున్ పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంత్రి, జిల్లా పాలనాధికారి తదితరుల చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్న అనంతరం ఆయన మాట్లాడారు. జిల్లా పాలనా యంత్రాంగం నుంచి గుర్తింపు లభించడం వల్ల మండల అధికారులపై మరింత బాధ్యత పెరిగిందని, ప్రభుత్వ పథకాల అమలు మరింత చిత్తశుద్ధితో నిర్వహిస్తామని వివరించారు.


అవార్డు అందుకుంటున్న కుల్కచర్ల ఇన్‌చార్జి ఎంపీడీఓ

# ఇష్టపడి చదువుకోవాలి

**దోమ:** చదువుల తల్లి సరస్వతీ మాతను ఆవిష్కరించడం సంతోషమని దోమ మండల విద్యాధికారి హరిశ్చందర్, పీఆర్‌టీయూ దోమ మండల శాఖ అధ్యక్షుడు గిరమోని గోపాల్, జిల్లా బాధ్యులు జయపాల్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం దోమ మండలం దాదాపూర్ ఉన్నత పాఠశాలలో సరస్వతీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విగ్రహదాత యాదయ్య ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు బాగా చదివి చదువుల తల్లికి మంచి పేరుతీసుకురావాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి రాములు, గ్రామస్థులు బాలయ్య, వెంకటయ్య, బసన్న, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


దాదాపూర్ పాఠశాలలో సరస్వతీ విగ్రహావిష్కరణ

- దాదాపూర్ సన్‌సైన్ పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలు జరుపుకున్నారు. చిన్నారులతో దేశనాయకుల వేషధారణలు వేయించి ఊరేగింపు నిర్వహించారు. భారత్ మాతాకీ జైఅంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ నారాయణగౌడ్, కరస్పాండెంట్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి తోడ్పాటు

నస్కల్, పరిగి, న్యూస్‌టుడే: గ్రామాభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామని ఎమ్మెల్సీ పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని నస్కల్ గ్రామంలో సిమెంటు రోడ్డు, కల్వర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడారు. గ్రామాభివృద్ధికి రూ. 10లక్షల నిధులు కేటాయిస్తామని అన్నారు. మంజూరవుతున్న పనులు సకాలంలో పూర్తి చేస్తేనే ప్రజా సమస్యలు తీరుతాయని తెలిపారు. అనంతరం మాజీ ఉప సభాపతి కొప్పుల హరీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ... పనుల్లో ప్రజల భాగస్వామ్యం పెరిగితే నాణ్యతగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మేడిద పద్మమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు ఎస్పీ.పద్మమ్మ, వివిధ పార్టీల నాయకులు ఎం.రాజేందర్, ఎస్పీ.బాబయ్య, అశోక్, నగేష్, గోపాల్, రత్నం తదితరులు పాల్గొన్నారు.


శంకుస్థాపన చేస్తున్న నరేందర్‌రెడ్డి

# పరిగి

## విద్యార్థులకు నగదు వితరణ

పూడూరు: ఎన్కెపల్లి ఆదర్శ పాఠశాలలో గత ఏడాది ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో పాఠశాల నుంచి ప్రతిభ కనబర్చిన ముగ్గురు విద్యార్థులకు స్థానిక సర్పంచి దయాకర్ నగదు వితరణ చేశారు. మొదటి బహుమతిగా రూ.1,000, ద్వితీయ, తృతీయ బహుమతిగా రూ.500 అందించారు.




జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి


జెండా ఎగరవేస్తున్న మాజీ ఉప సభాపతి హరీశ్వర్‌రెడ్డి


మండల కార్యాలయం వద్ద...


కుల్కచర్లలో పతాకాన్ని ప్రదర్శిస్తున్న విద్యార్థులు

# అంబరాన్నంటిన స్వాతంత్ర్య సంబురం


ముజాహిద్‌పూర్‌లో....

పరిగి, న్యూస్‌టుడే: ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, స్వచ్ఛంద, వ్యాపార సంస్థలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలపై మువ్వెన్నెల జెండా రెపరెపలాడింది. కోర్టు, ఉపకారాగారంలో న్యాయమూర్తి భారతి జెండాను ఆవిష్కరించారు. నిందితులకు స్వీట్లు పంచిపెట్టారు. రెవిన్యూ కార్యాలయం వద్ద తహసీల్దారు అబెద్‌అలీ, మైనార్టీ గురుకుల విద్యాలయం, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి, పల్లవి విద్యాసంస్థలలో మాజీ ఉప సభాపతి కె.హరీశ్వర్‌రెడ్డి, సుదీక్ష పాఠశాల వద్ద తెదేపా రాష్ట్ర కార్యదర్శి పి.చంద్రయ్య, మండల కార్యాలయం వద్ద ఎంపీపీ జ్యోతి, జడ్పీటీసీ సభ్యురాలు పద్మమ్మ, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి విజయమాల, వ్యవసాయ విపణి, మండల సహకార సంఘం కార్యాలయాలలో ఛైర్మన్లు ఆర్.ఆంజనేయులు, కె.శ్యాంసుందర్‌రెడ్డి, పంచాయతీరాజ్ కార్యాలయం వద్ద డీఈఈ అంజయ్య, విద్యా వనరుల కార్యాలయం ఎంఈఓ అంజిలయ్య, ఆర్టీసీ డిపోలో డీఎం మోహన్‌రావు, అమర వీరుల కూడలీ ఐకాస ఆధ్వర్యంలో ఐకాస అధ్యక్షుడు నాగేశ్వర్, గాంధీచౌక్ వద్ద మండల శాఖ అధ్యక్షుడు పెంటయ్యగుప్త జెండాను ఎగురవేశారు. పాల శీతలీకరణ కేంద్రంలో నార్మాక్స్ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.


కుల్కచర్లలో విద్యార్థుల ప్రదర్శన

**కుల్కచర్ల:** స్వాతంత్ర్యం సిద్ధించి 70 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ముజాహిద్‌పూర్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు మఠం మల్లికార్జున్ ఆధ్వర్యంలో 70 మీటర్ల పొడవైన జాతీయ జెండాను తయారు చేయించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం నుంచి విద్యార్థులు ముజాహిద్‌పూర్ పాఠశాలకు ర్యాలీగా పతాకాన్ని ప్రదర్శిస్తూ తీసుకుపోయారు.

**కంకల్ (పూడూరు):** స్థానిక ప్రధానోపాధ్యాయులు జెండా ఆవిష్కరించారు. అనంతరం సర్పంచి మల్లమ్మ, ఎంపీటీసీ మణెమ్మ, తెరాస మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.

**కుల్కచర్ల గ్రామీణ:** మండల పరిధిలోని పలు గ్రామాలలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బొంరెడ్డిపల్లి గ్రామంలో పాఠశాల విద్యార్థులు భారత్‌మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు నిరంజన్‌రెడ్డి జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సూర్య, మంగమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ముజాహిద్‌పూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాల, ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆదర్శ పాఠశాలలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ప్రకాష్ జెండాను ఎగురవేశారు. విద్యార్థులు చేసిన విన్యాసాలు అకట్టుకున్నాయి. ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ విద్యార్థులు పరేడ్ నిర్వహించారు. పరేడ్ నిర్వహిస్తున్న సమయంలో సర్పంచ్ సునీత, ఎంపీటీసీ లావణ్య, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు, సురేష్, ఛైర్మన్ తులసీరాం గౌరవ వందనం స్వీకరించారు.

**పూడూరు:** గ్రామ పంచాయతీ ముందు సర్పంచి యాదమ్మ, ఎంపీడీఓ కార్యాలయం ముందు ఎంపీపీ అమ్రాది భారతమ్మలతో పాటు తహసీల్దారు కిషన్ సొసైటీ ఛైర్మన్ నర్సింహరెడ్డి, ఉన్నత పాఠశాల ప్రాధానోపాధ్యాయులు శ్రీశైలం, హాస్టల్ వార్డెన్‌లు ప్రసాద్, శ్రీనివాస్‌లు తమ కార్యాలయాల ముందు జెండాలను ఆవిష్కరించారు. స్థానిక వివేకానంద పాఠశాల ముందు కరస్పాండెంట్ బ్రహ్మం పార్టీ పతాకాన్ని ఎగర వేశారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు శ్రీనివాస్‌గుప్తా, సత్యనారాయణరెడ్డి, బస్వ శ్రీనివాస్‌గౌడ్, తాజోద్దిన్, అనంతరాములు, వెంకట్‌రెడ్డి, హరీశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్, జంగయ్య పురోహితులు భీమాచార్యులు ఉన్నారు. అనంతరం మన్నెగూడ కూడలిలో హోటల్ నిర్వాహకులు జెండాను ఆవిష్కరించారు.


దోమలో విద్యార్థుల నృత్యాలు


తెదేపా రాష్ట్ర కార్యదర్శి చంద్రయ్య

**దోమ:** యువత జాగృతమై దేశ సమగ్రతను కాపాడాలని జై భీం యువజన సంఘం అధ్యక్షుడు గణేష్ అన్నారు. మంగళవారం దోమ మండల పరిధిలోని దిర్సంపల్లిలో సంఘం ఆధ్వర్యంలో జండావిష్కరణ చేశారు. కార్యక్రమంలో యువకులు నర్సిములు, బందెయ్య, అంజి, రాము, కుమార్, బాబు, అనంతయ్య బద్రీ, బసయ్య, దేవయ్య, చుక్కయ్య, ఆనందం, యాదయ్య పాల్గొన్నారు. * మండల పరిషత్తు, తహసీల్దార్, విద్య, విద్యుత్తు, పోలీసు శాఖ కార్యాలయాల్లో ఎంపీపీ వెంకటయ్య, హబీబ్ ఉన్నీసా, హరిశ్చందర్, సంతోష్‌కుమార్, హరిప్రసాద్‌లు మువ్వన్నెల జెండాను ఎగరేశారు. ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో పురందాసు, శ్రీనివాస్‌లు జెండావిష్కరణ చేశారు. దోమ మండలం బొంపల్లి, శివారెడ్డిపల్లి, బాసుపల్లి, గొడుగోనిపల్లి, సంజీవనగర్, గూడూర్, ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. * ప్రతి ఒక్కరు జాతీయ భావం కల్గిఉండాలని విద్యాధికారి హరిశ్చందర్ అన్నారు. దోమ మండలం దాదాపూర్, ఐనాపూర్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి.


కంకల్ పాఠశాలలో మొక్కలు నాటుతున్న ప్రజాప్రతినిధులు


దిర్సంపల్లిలో జై భీం యువజన సంఘం...


పూడూరులో పరేడ్ నిర్వహిస్తున్న ఎన్‌సీసీ విద్యార్థులు


జెండా ఎగరేసిన ఎంపీపీ


విద్యార్థుల పిరమిడ్ విన్యాసం


లింగంపల్లితండాలో పతాకావిష్కరణ


చౌడాపూర్‌లో..

# ఆధ్యాత్మికత 'శ్రావణం'..

# సంప్రదాయ కళలకు ప్రోత్సాహం!

**సప్త భజనలకు మారుపేరుగా తొగాపూర్ ఆంజనేయ స్వామి ఆలయం ● 1972 నుంచి నేటికీ కొనసాగింపు**

న్యూస్‌టుడే, కోస్గి, కొడంగల్

శ్రావణమాసం.. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా ఏ ఆలయం చూసినా భక్తి భావం వెల్లువెత్తుతుంటుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు వ్రతాలు, పూజలు వంటివి చేస్తూ ఆధ్యాత్మిక ప్రపంచంలో జీవిస్తుంటే ఆలయాల్లో పెద్దలతో పాటు యువత, చిన్నారులు అంతా భజనలు చేస్తూ భక్తి పారవశ్యంలో మునిగితేలుతుంటారు. జిల్లాలో అనేక చోట్ల శ్రావణ మాసంలో నెలరోజులు నిత్యం ఆలయాల్లో రాత్రివేళ భజనలు ఘనంగా సాగుతాయి. సాధారణంగా ఈ మాసం ఆసాంతం మద్యం మాంసాలకు దూరంగా ఉంటూ, శుచి, శుభ్రత పాటిస్తూ భక్తిభావంతో ఉంటారు. ఇదే సమయంలో ఆలయాల్లో నిత్య పూజలతో పాటు, రాత్రివేళ భజనలు చేస్తూ, పాటలు పాడుతుంటారు. కాలక్షేపంతో పాటు ఆధ్యాత్మికత భావాలు కలుగుతుండడంతో గ్రామీణ ప్రాంత యువత ఆకర్షితులవుతూ, భక్తి భావాన్ని పెంపొందించుకుంటున్నారు. అంతేకాదు ఎన్నో సంవత్సరాలుగా సంప్రదాయంగా వస్తున్న కళలను కాపాడుతున్నారు. దీనికి చక్కటి ఉదాహరణగా నిలుస్తోంది... కోస్గి మండలం తొగాపూర్ గ్రామం. శ్రావణ మాసంలో నెల రోజులు పాటు నిత్యం భజనలు చేస్తుండగా, చివరి వారం రోజుల పాటు సప్తభజన చేయడం సంవత్సరాలుగా వస్తున్న ఆచారం. 1972 నుంచి ఈ గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, భజన, సప్తభజన చేస్తూ వస్తున్నారు. 24 గంటలూ భజనలు చేసేలా భక్తులు 15 మంది చొప్పున ఒక బృందంగా ఏర్పడతారు. ఒక్కో బృందం మూడు గంటల పాటు భజనలు చేస్తూ, దానిని 24 గంటలూ కొనసాగిస్తారు. ఈసారికూడా శ్రావణ మాసం ప్రారంభం నుంచి ఎంతో విశేషంగా భజనలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం శ్రావణ మాసం చివరి వారానికి వచ్చేసింది. ఈ సందర్భంగా బృందం సభ్యులు తమ మనోభావాలను 'న్యూస్‌టుడే'తో ఇలా పంచుకున్నారు.



సప్తభజన చేస్తున్న భక్త బృందం





తొగాపూర్‌లోని ఆంజనేయస్వామి ఆలయం

### 40 ఏళ్లుగా నిర్వహిస్తున్నాం

– లక్ష్మయ్య, తొగాపూర్



ప్రతి యేటా శ్రావణమాసంలో సప్త భజన నిర్వహిస్తున్నాం. దాదాపు 40 ఏళ్ల నుంచి భజన కార్యక్రమం చేస్తూ వస్తున్నాం. భక్తి కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నా. పిల్లలు, పెద్దలు అందరూ పాల్గొనడం, పాటలు పాడుతూ, పలువురితో పాడించడం ఎంతో ఆనందంగా ఉంటుంది.

### పాటలకు అనుగుణంగా తబలా..

– బొప్పలి లక్ష్మప్ప, తబలా వాయిద్యకారుడు

భజనలలో భక్తిపాటలకు అనుగుణంగా తబలా వాయిస్తూ కార్యక్రమానికి ఊపు తీసుకువస్తున్నాం. లయబద్ధంగా వాయించడంతో గాయకులు మరింత మాధుర్యంగా పాడి ఉత్సాహం నింపుతారు. సప్త భజనను వీక్షించేందుకు గ్రామస్థులంతా ఆలయానికి వస్తూండడంతో అంతా సందడిగా ఉంటోంది.

### వీటికి మరింతగా చేయూతనివ్వాలి

– కృష్ణ, మాస్టర్, మారుతి అడుగుల భజన సంఘం

గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అర్థం అయ్యే రీతిలో వాడుక బాషలో ఉంటున్న సప్త భజనలోని పాటలను నేర్చుకోవడానికి సులువుగా ఉంటాయి. భక్తిభావంతో పాటు ఇలాంటి పాటలు అంతరించి పోకుండా, ఈ కార్యక్రమాలు ఉపయోగపడతాయి. వీటికి చేయూతనిస్తూ, సహకరిస్తే బావుంటుంది.

### సంప్రదాయాలన్ని కాపాడవచ్చు: సాయిలు, భక్తుడు

తాతల కాలం నుంచి వస్తున్న వాయిద్య పరికాలతో భక్తి పాటలు పాడడం ఎంతో మాధుర్యాన్ని కలిగిస్తుంది. టీవీలకు, సెల్‌ఫోన్లకు అతుక్కుపోకుండా విద్యార్థులు, యువకులు నలుగురితో కలసి ఆడి, పాడే ఇలాంటి ఆధ్మాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని సంప్రదాయాలను కాపాడాల్సిన అవసరం ఎంతో ఉంది.

### ఆసక్తితో భజన నేర్చుకుంటున్నా..

– రాజు, విద్యార్థి, ఎనిమిదో తరగతి

పెద్దవారు ఆలయంలో భజనలు చేస్తుండడంతో కాలక్షేపంగా అక్కడికి వెళ్తున్నాం. అక్కడ లయబద్ధంగా ఆడి పాడడం చూసి నేను నేర్చుకున్నాను. ఎంతో ఉత్సాహంగా ఉంటుంది. మనసూ ప్రశాంతంగా ఉంటుంది. పెద్దలు కూడా ప్రోత్సాహం అందిస్తున్నారు.

# ఫీజు బకాయిలు విడుదల చేయకుంటే ఆందోళనలు

## బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

**నల్లకుంట:** వారం రోజుల్లో ఫీజు బకాయిలు రూ.1800 కోట్లు విడుదల చేయాలని, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. ప్రభుత్వం బకాయిల విడుదల చేకపోవడంతో కళాశాల యజమానులు విద్యార్థులను వేధిస్తున్నారని, కోర్సులు పూర్తయినా.. ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం లేదన్నారు. మంగళవారం విద్యానగర్‌లోని బీసీభవన్‌లో జరిగిన విద్యార్థి, బీసీ సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తగా చేరే విద్యార్థులు ఫీజులు చెల్లించనిదే కళాశాలల నిర్వాహకులు అడ్మిషన్లు ఇవ్వడంలేదన్నారు. ఫీజు రీయింబర్సుమెంటు లక్ష్యం నీరుగారుతోందన్నారు. ఇప్పటికే చాలా వరకు ఇంజినీరింగ్ కళాశాలలు మూతపడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ అంజి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నేతలు గుజ్జకృష్ణ, శ్రీనివాస్, సతీష్, టీఆర్.చందర్, జి.కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

# అల్పాదాయ వర్గాలకు ఉచిత పరీక్షలు

## మిధాని సీఎండీ డాక్టర్ డీకే లిఖీ

**కంచన్‌బాగ్, న్యూస్‌టుడే:** మిశ్ర ధాతు నిగమ్ (మిధాని) లిమిటెడ్‌కు చెందిన మిధాని టౌన్‌షిప్ పరిధులోని అల్పాదాయ వర్గాలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు నిర్ణయించామని ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) డాక్టర్ దినేష్‌కుమార్ లిఖీ పేర్కొన్నారు. సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యం, విద్య, పర్యావరణ పరిరక్షణతోపాటు పలు అంశాల ద్వారా అల్పాదాయ వర్గాలకు చేయూత అందిస్తున్నామని వివరించారు. మిధాని టౌన్‌షిప్‌లో మిధాని చారిటబుల్ హెల్త్ సెంటర్‌ను మంగళవారం ప్రారంభించారు. అనంతరం ప్రాథమిక చికిత్స విభాగాన్ని సందర్శించి రక్తపోటు పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ టీవీరెడ్డితో కలిసి హెల్త్ సెంటర్‌లోని పలు విభాగాలు పరిశీలించి వైద్యులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. టౌన్‌షిప్ పరిసరాల్లో పలు ప్రాంతాల్లో ఉంటున్న అల్పాదాయ వర్గాలకు ఉచిత పరీక్షలతోపాటు మందులు పంపిణీ చేస్తామన్నారు. సామాజిక కార్యక్రమాల్లో భాగంగా సేవలు మరింత విస్తృతం చేసేందుకు కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మానవ వనరుల విభాగం జనరల్ మేనేజర్ ఎ.రామకృష్ణారావు, ఏజీఎం కె.ఆనంద్‌కుమార్, మిధాని ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బి.శ్రీహరి, వైద్యులు కృష్ణమోహన్, మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



# 'మిట్టి' చిత్రం ట్రైలర్ విడుదల

**మాదాపూర్ న్యూస్‌టుడే:** వ్యవసాయరంగంలో ఉండే కష్టనష్టాలు, వాటిని అధిగమించే విధానాలను వాస్తవిక రూపంలో ప్రజలకు చూపించేందుకు 'మిట్టి' చిత్రాన్ని తీసినట్లు చిత్ర దర్శకులు అన్షుల్ సిన్హా పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం మిట్టి చిత్ర ట్రైలర్‌ను మాదాపూర్‌లోని ఫినిక్స్ ఎరీనా కళాకేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అన్షుల్‌సిన్హా మాట్లాడుతూ దేశంలో వ్యవసాయరంగం సంక్షోభాన్ని ఎదుర్కొంటోందన్నారు. రైతుల సమస్యలు, నకిలీ విత్తనాలు, వర్షాభావ పరిస్థితులు, రైతుల ఆత్మహత్యలకు దారితీస్తున్న కారణాలను ప్రతిబింబించేలా ఈ చిత్రం ఉంటుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త డా.జి.వి. రామాంజనేయులు, చిత్రయూనిట్ సభ్యులు బాబుయాదవ్, కె.దయాకర్, పింటుకుమార్, అభిలాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# సమర యోధులను స్మరించుకోవాలి: బాలకృష్ణ

బంజారాహిల్స్, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య పోరాట యోధులను స్మరించుకోవాలని బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (బీఐఏసీహెచ్ అండ్ ఆర్ఐ) ట్రస్టు బోర్డు ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొని జాతీయజెండా ఎగురవేశారు. మన సంస్కృతిలో ధర్మం, సంఘం, దేశం ప్రధానమైనవనీ, ఆ సిద్ధాంతాలపై జాతిని నిలిపిన మహనీయులను మరువవద్దన్నారు. స్వాతంత్రం సిద్ధించినా, గ్రామీణ ప్రాంతాల్లో స్వేచ్ఛ లభించని పరిస్థితులను రూపుమాపాలనే ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్, పటేల్, పట్వారీ వ్యవస్థల నిర్మూలనకు కృషి చేశారన్నారు. అనంతరం చిన్నారులకు స్వయంగా మిఠాయి తినిపించారు. పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ట్రస్టుబోర్డు సభ్యులు నామా నాగేశ్వరరావు, జేఎస్ఆర్ ప్రసాద్, డా. గడ్డం దశరథరామిరెడ్డి, సీఈవో డా. ఆర్‌వీ ప్రభాకరరావు, సీవోవో బి. కృష్ణమూర్తి, మెడికల్ సూపరింటెండెంట్ డా. సీహెచ్. సత్యనారాయణ, మెడికల్ డైరెక్టర్ డా. టి. సుబ్రమణ్యేశ్వరరావు పాల్గొన్నారు.

# ఇక ప్రయాణ భారం పరార్!



బషీరాబాద్ మండలం గొట్టిగకుర్దులో విద్యార్థులతో రోటరీ క్లబ్ ప్రతినిధుల బృందం

(మొదటిపేజీ తరువాయి) పశ్చిమ విభాగం ప్రతినిధులు స్పందించారు. బషీరాబాద్ మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినులకు 130 సైకిళ్లను పంపిణీ చేయడానికి ముందుకు వచ్చారు. మొదట గొట్టిగకుర్దు, నవల్గా ఉన్నత పాఠశాలల్లో అందిస్తామన్నారు. ఈమేరకు విద్యార్థినుల పేర్లు, వారు వస్తున్న ఊర్ల వివరాలను సేకరించారు. పేద విద్యార్థినుల చదువు కోసం తమ సంస్థ తరఫున ఎంతైనా సేవ చేస్తామని వారు ప్రకటించారు. క్లబ్ తరఫున ప్రతి ఏడాది స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఇప్పటికే బహుమతులు ఇస్తున్నట్లు గుర్తుచేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు సురేన్ పోరూరి, కార్యదర్శి చైతన్య వట్టెం, ఉపాధ్యక్షులు కమాల్ జైన్, రొటేరియన్ వర్ష జైన్, కోశాధికారి దివాకర్‌రెడ్డి, సవిత సుందరేషన్, రోటరీ మాజీ అధ్యక్షులు ఆర్పీ భగవాన్, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రగతే లక్ష్యం... చేరుతున్నాం గమ్యం

(మొదటిపేజీ తరువాయి) పనులు పూర్తయ్యాయి. దీనికి సంబంధించి రూ. 620 కోట్లు ఖర్చు చేస్తున్నాం.

★ కేసీఆర్ కలల పథకమైన రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణంలో భాగంగా వికారాబాద్ జిల్లాలో ఇప్పటివరకు 54 కాలనీల్లో 1,960 ఇళ్ల నిర్మాణానికి రూ. 98.78 కోట్లు మంజూరు చేశాం.

★ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గ్రామాల్లోని కూలీలకు ఇప్పటివరకు 46.83 లక్షల పనిదినాలు కల్పించాం. రూ. 70.20 కోట్లు కూలీ సొమ్ము చెల్లించాం.

★ హరితహారంలో భాగంగా 95 నర్సరీల్లో 1.40 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. లక్ష్యం దిశగా సాగుతున్నాం. 134 గ్రామ పంచాయతీ భవనాలకు రూ. 17.42 కోట్ల నిధులు వెచ్చించాం.

★ టీఎస్ ఐపాస్‌లో వచ్చిన తర్వాత జిల్లాలో పరిశ్రమల స్థాపనకు 194 మంది పారిశ్రామికవేత్తలు దరఖాస్తు చేసుకున్నారు.

★ కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాల్లో ఇచ్చే ఆర్థిక సాయం రూ. 51,000 నుంచి రూ. 75,116కి పెంచిన ఘనత తెరాస ప్రభుత్వానికే దక్కింది. జిల్లాలో ఇప్పటి వరకు 3,274 మంది లబ్ధిదారులకు రూ. 16.74 కోట్లు నిధులు మంజూరు చేశాం. మాతా శిశు సంరక్షణకు కేసీఆర్ కిట్లు అందిస్తున్నాం.

★ గుడుంబా తయారీ, అమ్మకందారుల్లో మార్పును అభిలషిస్తూ 168 మందిని గుర్తించి వారి జీవనోపాధికి డెయిరీ, కిరాణా, గొర్రెలు, మేకల పెంపకం, ఇతర వ్యాపారాలకు రూ. 2 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నాం.

★ ఈ ఏడాది జిల్లాలోని 36 ప్రాథమిక పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమాన్ని ప్రారంభించాం. ప్రతినెలా మధ్యాహ్న భోజనానికి 450 మెట్రిక్ టన్నుల సన్నబియ్యాన్ని సరఫరా చేస్తున్నాం. చిన్నారులు, గర్భిణిల్లో పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు రాష్ట్రంలోనే మొదటిసారిగా జిల్లాలో చిరుధాన్యాలతో చేసిన వంకాలను అందిస్తున్నాం.

★ నిరుడు 93 మత్స్యకార సంఘాలకు 24.75 లక్షల చేప పిల్లలను ఉచితంగా అందించాం.

★ జిల్లాలో 45 గ్రామాలకు రూ. 40.15 కోట్ల వ్యయంతో తారు రహదారులు నిర్మించాం. వివిధ పథకాల ద్వారా వచ్చిన రూ. 745.11 కోట్లతో ఏకంగా 91 రహదారులు, వంతెనల పనులు చేపట్టాం. వాటిలో ఇప్పటికే 36 పనులు పూర్తయ్యాయి.

★ రాష్ట్రంలో 119 గురుకుల పాఠశాలలు మంజూరు చేయగా అందులో వికారాబాద్ జిల్లాకు నాలుగు పాఠశాలలు వచ్చాయి. జిల్లా అభివృద్ధికి అన్ని విభాగాల ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు సహకరించాలని తెలిపారు. అనంతరం విధుల నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరచిన ఉద్యోగులకు, సిబ్బందికి మంత్రి అవార్డులు ప్రదానం చేశారు. మైదానంలో ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ శాఖల స్టాళ్లను పరిశీలించారు.

# రుణాలిస్తాం... తీసుకోండి..!



ఈనాడు-హైదరాబాద్

- తక్కువ వడ్డీకే ఇస్తామంటూ ప్రకటనలు
- డిపాజిట్లు, ప్రాసెసింగ్ రుసుం పేరిట వసూళ్లు
- ఆపై పెద్దమొత్తంలో టోకరా

తక్కువ వడ్డీకే రుణాలిస్తామంటూ సైబర్‌నేరగాళ్లు అంతర్జాలం ఆధారంగా సరికొత్త రీతితో ప్రచారం చేస్తూ ప్రకటనలు గుప్పిస్తున్నారు. వందరూపాయలు రుణంగా తీసుకుంటే నెలకు వడ్డీ కేవలం అర్ధ రూపాయి మాత్రమే తీసుకుంటామంటూ బురిడీ కొట్టిస్తున్నారు. విదేశీ నాన్ బ్యాంకింగ్ రుణాల పేరుతో వీరు మోసాలు చేయడం మొదలుపెట్టారు. దాతృత్వ సంస్థలు, నెట్‌వర్క్ కార్యకలాపాల పేర్లతో వెబ్‌సైట్లను ప్రారంభించి తక్కువ వడ్డీకే రుణాలంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు. దీంతోపాటు అంతర్జాలంలో పరిశ్రమలు, యజమానుల వివరాలు, సాఫ్ట్‌వేర్ సంస్థలు, ఫార్మా కంపెనీలు, వాటిల్లోని ఉన్నతోద్యోగుల వివరాలు, మెయిల్ సేకరిస్తున్నారు. వాయిదాలు మాత్రం తప్పక చెల్లించాలని, దాతృత్వ సంస్థ ద్వారా ఇస్తుండడంతో ఆదాయపు పన్ను స్వల్పంగానే ఉంటుందని నమ్మిస్తున్నారు. బ్యాంకుల్లో రుణం తీసుకునే పద్ధతి కొంత క్లిష్టంగా ఉండడంతో కొందరు సాఫ్ట్‌వేర్ సంస్థల యజమానులు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు వీరి మాయమాటలకు ఆకర్షితులవుతున్నారు. రూ. లక్షల్లో చెల్లించి మోసపోతున్నారు. ఇలా ఆరునెలల వ్యవధిలోనే రూ. 65లక్షల వరకూ బాధితులు నష్టపోయారని సైబర్‌క్రైమ్ అధికారులు తెలిపారు. నిందితులను పట్టుకునేందుకు దిల్లీకి వెళ్తున్నామని వివరించారు.

### రూ.50లక్షలిస్తామంటూ వైద్యురాలికి టోపీ

పాతబస్తీలో ఉంటున్న ఒక వైద్యురాలు నెల క్రితం ఒక ఆంగ్లపత్రికలో తక్కువ వడ్డీకే రుణం ఇస్తామంటూ శివం ఫైనాన్స్, తమిళనాడు వారు జారీచేసిన ప్రకటనను చూశారు. వెంటనే స్పందించి తనకు రూ. 50లక్షలు రుణం కావాలని కోరారు. ఇందుకు అవసరమైన ఆస్తి పత్రాలు తనఖాగా ఉంచుతామంటూ తెలిపారు. పేరు రిజిస్ట్రేషన్‌కు, రుణ మంజూరుకు తొలుత రూ. 50వేలు చెల్లించాలని ఓ వ్యక్తి ఫోన్ చేసి ఖాతా సంఖ్య సూచించాడు. సదరు వైద్యురాలు రూ. 50వేల నగదు జమచేశారు. అప్పు ఇచ్చేందుకు ముందుగా ధరావతు కట్టాలని ఇందుకోసం రూ. 8లక్షలు నగదు జమచేయాలంటూ నమ్మబలికారు. ఇందుకు కూడా సరేనని ఆమె ఆ సొమ్మును చెల్లించారు. అనంతరం ఆదాయపు పన్ను పేరుతో మరో రూ. 3లక్షలు కావాలంటూ కోరారు. రుణమొత్తాన్ని రూ. కోటికి పెంచామని ఇందుకోసం మరింత నగదు చెల్లించాలని సూచించారు. ఇలా కేవలం 20రోజుల వ్యవధిలో మరో రూ. 3.50లక్షలు నగదు ఖాతాల్లో వేయించుకున్నారు. రూ. 50లక్షల రుణానికి రూ. 15లక్షలు చెల్లించినట్టు గుర్తించిన వైద్యురాలు ఎప్పుడిస్తారు? అని గట్టిగా కపిల్‌ను నిలదీయగా.. చెక్కులు పంపుతున్నామని సమాధానమిచ్చాడు. రెండురోజుల తర్వాత మళ్లీ ఫోన్ చేయగా... అది పనిచేయకపోవడంతో మోసపోయానని గ్రహించిన వైద్యురాలు సైబర్‌క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దిల్లీలో ఉంటున్న నైజీరియన్లు ఈ పనిచేశారంటూ ప్రాథమికంగా గుర్తించారు.

### స్వీయజాగ్రత్తలే మందు..

తక్కువ వడ్డీకి రుణాలిస్తామంటూ ఫోన్ చేసినా, మెయిల్స్ పంపినా స్పందించవద్దని సైబర్‌క్రైమ్ పోలీస్ అధికారులు తెలిపారు. రుణాలిస్తామంటూ మోసాలకు పాల్పడే ముఠాలు దిల్లీ, నోయిడాల్లో ఉన్నాయన్నారు. ఇప్పటికే దిల్లీ పోలీసులు కొన్ని ముఠాలను అరెస్ట్‌చేసి నిందితులను జైలుకు పంపారన్నారు. వీరి మోసాలు ఉత్తరాది రాష్ట్రాల్లో తెలిసిపోవడంతో హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలపై దృష్టికేంద్రీకరించారని పేర్కొన్నారు. జాతీయ, కార్పొరేట్ బ్యాంకులతో పాటు... నాన్‌బ్యాంకింగ్ సంస్థలు కూడా వడ్డీరేట్లను ఆర్.బి.ఐ. మార్గదర్శకాల మేరకే వసూలు చేస్తాయని, ఇలా కాకుండా అంతకంటే తక్కువ వడ్డీ అంటే నమ్మకూడదని వివరించారు. ప్రాసెసింగ్ రుసుం, ఇతర వివరాల పేరుతో డబ్బు జమచేయాలని డిమాండ్ చేస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచిస్తున్నారు.

# గనుల గ్రామాలకు మహర్దశ

(మొదటిపేజీ తరువాయి) ద్వారా ఏటా కోట్లాది రూపాయల ఆదాయం దక్కుతోంది. ఇలా వచ్చిన రాబడిలో కొంత మొత్తాన్ని గనులున్న గ్రామాల్లో ఖర్చు చేసేందుకు నిర్ణయించారు. ముఖ్యంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. జిల్లా పాలనాధికారి దివ్యదేవరాజన్ అధ్యక్షురాలిగా వ్యవహరిస్తున్న జిల్లా ఖనిజ, లవణాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు తాండూరు మండలంలోని కరణ్‌కోట, ఓగీపూర్, మల్కాపూర్, సంగెంకలాన్ గ్రామాలను ఎంపిక చేశారు. ఈ గ్రామాల్లో కల్పించాల్సిన కనీస సౌకర్యాలపై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసేందుకు నాలుగు సంస్థలకు బాధ్యతలను కట్టబెట్టారు. వాటిలో వాసన్, డోవ్, సంకల్ప్, హెల్ప్ స్వచ్ఛంద సంస్థలు ఉన్నాయి. నియోజకవర్గంలోనే ఎక్కువ జనాభా ఉన్న కరణ్‌కోటలో వాసన్ సంస్థ ప్రతినిధులు సందర్శించి ప్రజలతో పలు దఫాలుగా సమావేశమయ్యారు. రెండు వేలకు పైగా కుటుంబాల్లోని మహిళలు, యువకులు, విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు, వృద్ధులు, ఒంటరి మహిళలు, డ్వాక్రా మహిళలతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ఆరాతీశారు. వారంతా కోరుకుంటున్న మౌలిక వసతుల వివరాలను నమోదు చేశారు. కొన్నిసమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించిన వాటి పరిష్కారానికి మార్గాలను సూచిస్తూ ప్రణాళికలు రూపొందించారు. సంబంధిత నివేదికను ఇటీవల పాలనాధికారిణి సమర్పించారు.

**కరణ్‌కోటకు రూ.1.2 కోట్ల ప్రతిపాదనలు:** కరణ్‌కోటలో ప్రజలకు వివిధ వసతులు కల్పించడానికి రూ. 1.2 కోట్లు అవసరం అవుతాయంటూ ప్రాథమికంగా అంచనా వేశారు. సంస్థ ప్రతినిధుల దృష్టికి గ్రామస్థులు తెచ్చిన సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో గుర్తించి అంచనాలు రూపొందించారు. సంబంధిత నివేదికపై పాలనాధికారిణి ఆధ్వర్యంలోని ట్రస్ట్ మరోసారి అధ్యయనం చేయనుంది. ప్రణాళికలో పొందుపరచిన పనులు అక్టోబరులో పూర్తి స్థాయిలో ప్రారంభించనున్నారు. వాటి అమలుపై త్వరలో దిశానిర్దేశనం చేయనున్నారు. దీంతో గ్రామంలోని పదివేల మంది దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలు తీరనున్నాయి.

**నివేదికలో పొందుపరచిన వివరాలు...:** ★ గ్రామంలో ఎవరికైనా జబ్బు చేస్తే తక్షణ వైద్యం అందడంలేదు. ఆర్ఎంపీ వైద్యులను ఆశ్రయించాల్సి వస్తోంది. లేదంటే 15 కిలోమీటర్లు ప్రయాణించి తాండూరులోని జిల్లా ఆస్పత్రికి వెళ్లాల్సి వస్తోంది. గ్రామంలో ఉచిత వైద్యానికి ప్రభుత్వ ఆస్పత్రిని నిర్మించాలి. ★ మహిళలు బహిర్భూమికి వెళ్లేందుకు అవస్థలుపడాల్సి వస్తోంది. వర్షాకాలంలో మరిన్ని సమస్యలు ఏర్పడుతున్నాయి. ఈక్రమంలో వ్యాధులు సోకుతున్నాయి. ఇంటింటికి శౌచాలయాలను నిర్మింపజేయాలి. ★ మురుగు కాల్వలు ఉన్నప్పటికీ నీరు పారే వీల్లేకుండాపోయింది. కాల్వల్లో చెత్త పేరుకుపోవడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. వెంటనే పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలి. ఎప్పటికప్పుడు చెత్త తరలించేందుకు పక్కాగా ఏర్పాట్లు చేయాలి. ★ స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆరు గ్రామాలకు చెందిన 500లకుపైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరందరికీ సరిపడా గదులు లేవు. డిజిటల్ తరగతుల నిర్వహణకు గదుల్లేక బోధన కుంటుపడింది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆధునాతన వసతులతో పాఠశాలకు కొత్త భవనాన్ని సమకూర్చాలి. ★ గ్రామంలోని రెండు చెరువులు నిరాధరణకు గురై కనుమరగయ్యాయి. వాటిని పునరుద్ధరించి నీటి పారకం సాగేలా కృషి చేయాలి. పరిసరాల్లోని రైతులు పంటలు పండించే వీలుంటుండటంతో ఉపాధి లభించడంతోపాటు ఆహార ఉత్పత్తులు పెరుగుతాయి. ★ యువకుల కోసం గ్రామంలో వ్యాయామశాల ఏర్పాటు చేయాలి. చదువుకున్న వందలాది మంది యువతీ యువకులు నిరుద్యోగులుగా మిగిలారు. వీరందరి సౌకర్యార్థం నైపుణ్యాలు మెరుగుపరుచుకునేందుకు నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని నెలకొల్పాలి ★ గ్రామంలోని సీసీఐ సిమెంటు కర్మాగారం నుంచి వెలువడుతున్న దుమ్ము కాలుష్యంపై ఎంతమొత్తుకున్నా నివారించడం లేదు. కాలుష్యాన్ని నియంత్రించేందుకు దృష్టి సారించాలి. ★ బెల్కటూరు వద్ద ఆర్‌అండ్‌బీ రహదారిపై వర్షాకాలంలో వాగు వస్తుంది. ఆ సమయంలో గ్రామం నుంచి పట్టణానికి రాకపోకలు గంటలు, రోజుల తరబడి నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. రహదారి మార్గంలో వంతెన ఎత్తు పెంచి నిర్మించాలి.

★ మద్యపానం, అనారోగ్యాలతో అర్ధంతరంగా పురుషులు మృతి చెందడంతో 30 నుంచి 40 సంవత్సరాల మధ్య వయస్సులో పదుల సంఖ్యలో మహిళలు ఒంటరిగా మారుతున్నారు. దీనిపై దృష్టిసారించి భావితరాలకు మేలు చేయాలి.

★ గ్రామంలో చాలావరకు తాగునీటి గొట్టాలు మురుగుకాలువల నుంచి ఏర్పాటు చేశారు. దీంతో తాగునీరు కలుషితమై టైఫాయిడ్‌తోపాటు ఇతర వ్యాధులు సోకుతున్నాయి. గ్రామంలో దాదాపు ప్రతి కుటుంబంలో ఒకరు అనారోగ్యంతో బాధపడుతున్నట్లు గ్రామానికి వచ్చిన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు విన్నవించారు..



గ్రామ మురుగుకాల్వల్లో పేరుకున్న చెత్త

### రెండు నెలల్లో పనులు

–శామ్యూల్‌జాకబ్, సహాయసంచాలకులు, గనులశాఖ, తాండూరు

జిల్లా ఖనిజ, లవణాల ఫౌండేషన్ అధ్వర్యంలో నాలుగు గ్రామాల్లో విద్య, వైద్యం వంటి మౌళిక సదుపాయాలను కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. గ్రామాల్లో చేపట్టే కార్యక్రమాలను తెలుసుకునేందుకు పాలనాధికారిణి స్వచ్ఛంద సంస్థలకు సూచించారు. వారంతా ఈమధ్యే నివేదికలు అందించారు. వాటిని పరిశీలించి ఏయే కార్యక్రమాలు చేపట్టాలో నిర్ణయిస్తారు. రెండునెలల్లో పనులు మొదలయ్యే అవకాశాలు ఉన్నాయి



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరైన తీరు..



సాంస్కృతిక కార్యక్రమాలను తిలకిస్తున్న మంత్రి, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు



టాపులేని జీపులో మంత్రి



ఎన్‌సీసీ విద్యార్థినుల కవాతు..



వికారాబాద్ న్యూ నాగార్జున పాఠశాల విద్యార్థినుల బతుకమ్మ నృత్య ప్రదర్శన

# జెండాకు వందనం.. త్యాగధనుల స్మరణం

## జిల్లాలో అంబరాన్ని అంటిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జిల్లా ఏర్పాటు అనంతరం తొలిసారిగా జరిగిన 71వ స్వాతంత్ర్య దినోత్సవ సంబురాలు అంబరాన్నంటాయి. మంగళవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో జరిగిన వేడుకల్లో రాష్ట్ర రవాణాశాఖా మంత్రి పి.మహేందర్‌రెడ్డి, వికారాబాద్, పరిగి, చేవెళ్ల శాసనసభ్యులు సంజీవరావు, రామ్మోహన్‌రెడ్డి, యాదయ్య, ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి, జిల్లా పాలనాధికారిణి దివ్య, జిల్లా పోలీసు అధికారిణి అన్నపూర్ణ, జిల్లా సంయుక్త పాలనాధికారి సురేష్‌పొద్దార్, తాండూర్ ఉపపాలనాధికారి సందీప్‌కుమార్ ఝాలు పాల్గొన్నారు. మంత్రి మహేందర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు. పోలీసులు కవాతు నిర్వహించారు. అనంతరం మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. టాపులేని జీపులో మంత్రి అందరికీ అభివాదం చేస్తూ మైదానం నలుమూలలా తిరిగారు. – వికారాబాద్, న్యూస్‌టుడే



కొడంగల్‌లో స్వాతంత్ర్యసమరయోధుల వేషధారణలో విద్యార్థులు





జాతీనాయకుల వేషధారణలో చిన్నారులు

బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రదర్శన



సిద్ధార్థ పాఠశాల విద్యార్థినుల వందే మాతరం ప్రదర్శన



గురుకుల విద్యార్థుల బ్యాండు ప్రదర్శన



అబ్బుర పరిచిన భారతదేశం ఆకారంలో విద్యార్థుల ప్రదర్శన



వికారాబాద్ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థుల భిన్నత్వంలో ఏకత్వం ప్రదర్శన



చెట్టు ఆకారంలో ఆకర్శించిన విద్యార్థులు



దేశభక్తి గీతానికి నృత్యం చేస్తున్న విద్యార్థులు



బండివెల్కచర్ల గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థినుల గిరిజన నృత్యం



కొడంగల్‌లోని గాంధీ విగ్రహం దగ్గర..



జెండా ఎగురవేస్తున్న మాజీ ఉప సభాపతి హరీశ్వర్‌రెడ్డి



బొంపల్లిలో భరతమాత వేషధారణలో ఊరేగింపు



భావిగి భద్రేశ్వర దేవాలయం పూజారి గుండీలతో చేసిన జాతీయ జెండా



అలరించిన విద్యార్థుల ప్రదర్శన



ముజాహిద్ పూర్‌లో ఎన్‌సీసీ విద్యార్థుల విన్యాసాలు



మహనీయుల వేషధారణలో చిన్నారులు



జాతీయ పతాకం ఆకారంలో విద్యార్థులు



స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో మహనీయుల విగ్రహాల ప్రదర్శన



# ఉస్మానియాలో.. పచ్చదనం చప్పగా!

**వృక్షాల సంరక్షణ సగానికంటే తక్కువే**

**వర్సిటీ 'గ్రీన్ ఆడిట్'లో వెల్లడైన నిజాలు**

**వ్యర్థాల నిర్వహణలోనూ వెనుకబాటు**

ఓయూ, న్యూస్‌టుడే

'విద్యాధనా'నికి.. 'పచ్చధనా'నికి ఆలవాలమై ఉండే ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రాంగణంలో రోజురోజుకు హరితహారం తగ్గిపోతోంది. నగరంలోనే వృక్షాలతో నిండిన విశాలమైన ప్రాంతాలు తక్కువ. ఓయూ మాత్రం గతంలో అరుదైన వృక్షాలు, మొక్కలతో అలరారేది. శతవసంతాల ఉస్మానియా.. అధికారిక లెక్కల ప్రకారం 1,632 ఎకరాల్లో విస్తరించి ఉంది. దాదాపు 58 శాతం కంటే ఎక్కువ మొక్కలు, వృక్షాల విస్తరణకు అవకాశం ఉంది. ఒకప్పుడు ఎంతో దట్టమైన అడవి ప్రాంతంలా ఉండి ప్రత్యేక స్థానం ఉండేది. నగర నడిబొడ్డున ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు ఉన్న సమయంలోనూ వర్సిటీ ప్రాంగణంలో మాత్రం దాదాపు సగం మాత్రమే ఉండేది. ఇప్పటికీ నగరంలోని పలుప్రాంతాలతో పోల్చితే మెరుగైన వృక్ష సంపద ఉంది.



### చెట్లు.. విద్యలో భాగమే

ఓయూ పచ్చదనంపై నిర్వహించిన 'గ్రీన్ ఆడిట్'లో విశ్వవిద్యాలయంలో పచ్చదనం గురించి విస్తుపోయే నిజాలను బయటకు తెచ్చారు. యూజీసీ నూతన నిబంధనల ప్రకారం ప్రతి విద్యాసంస్థ తప్పనిసరిగా గ్రీన్ ఆడిట్‌ను నిర్వహించాల్సి ఉంటుంది. ఈ నెల మూడో వారంలో యూజీసీ న్యాక్ గుర్తింపు కోసం పరిశీలన బృందం ఓయూకు వస్తుండడంతో న్యాక్ గుర్తింపు కోసం గ్రీన్ ఆడిట్‌ను నిర్వహించారు. గ్రీన్ ఆడిట్ యొక్క ముఖ్య ఉద్దేశం విద్యార్థులకు, అధ్యాపకులకు, ఉద్యోగులకు పచ్చదనం, పర్యావరణంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడమే. వాటిని ఎలా సంరక్షించాలి, పర్యావరణం సమతుల్యం దెబ్బతింటే సంభవించే అనర్థాలు ఎలా ఉంటాయి.. తెలియజేయడానికి నిర్వహిస్తారు. ఉస్మానియా యూనివర్సిటీలో గ్రీన్ ఆడిట్‌లో భాగంగా నాలుగు విభాగాలలో నిర్వహించారు. నీటి సంరక్షణ, వ్యర్థాల నిర్వహణ, ఈ-వ్యర్థాలకు పర్యావరణహిత ముగింపు, పచ్చదనం పెంపుదలకు కృషి.

### చెరువులకు గండ్లు

వర్సిటీ విస్తీర్ణంలో దాదాపు 70 శాతం వరకు భూమి.. వర్షపు నీటిని తనలో ఇంకించుకునే స్వభావం ఉంది. వర్సిటీతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల వారికి వరం లాంటి వర్షపు బొట్టును భూమిలో ఇంకించడం వల్ల భూగర్భజలాల స్థాయి పెరుగుతుంది. స్థానికంగా బోరుబావులు పెరిగాయి. భూజలమట్టం తగ్గుతూ వస్తోంది. ఓయూలో రెండు పెద్ద చెరువులు ఉన్నాయి. వాటిలో మోహిని చెరువులో చాలా వరకు పూడిక ఉంది. చెరువు ప్రాంతంలో అక్రమ నిర్మాణాలతో దాని స్థాయి తగ్గింది. చెరువు కట్టకు పలు గండ్లు పడ్డాయి. నీళ్లు నిలవడం లేదు. చెరువులోకి రావాల్సిన నీటి కాలువలు దెబ్బ తిన్నాయి. నీటి వరదా చేరడం లేదు. వాటిని పునరుద్ధరించాలి. ఓయూలోని మొక్కలు, చెట్లు తదితరాలకు హుస్సేన్‌సాగర్ నుంచి నీళ్లు సరఫరా అవుతున్నాయి. నిజాం కాలం నాటి గొట్టాలు కావడంతో లీకేజీలు ఏర్పడ్డాయి. గత విద్యాసంవత్సరం సాగర్ నుంచి నీళ్లు దాదాపు రాలేదు. ఈ మధ్యనే కొంత వరకు పునరుద్ధరించారు. సరఫరా తీరును ఆధునీకరించాలని నిపుణులు చెబుతున్నారు. ఓయూలో ప్రతిరోజు దాదాపు 1.20 లక్షల లీటర్ల నీరు అవసరం ఉంది. అందులో దాదాపు 80వేల లీటర్లు విద్యార్థులు, ఉద్యోగుల అవసరం కాగా, 30 వేల లీటర్లు చెట్లకు, 10 వేల లీటర్లు ప్రయోగశాల, ఇతర పరిశోధనావసరాలకు వాడుతున్నారు. తాగునీటి సౌకర్యం కోసం 11 ఆర్వో వాటర్ ప్లాంట్లను ఇటీవల ఏర్పాటు చేశారు. కానీ ఆర్వోవాటర్ ప్లాంట్ నుంచి దాదాపు మూడోవంతు వాటర్ నిరుపయోగంగా మారుతోంది. మొక్కలకు వాటిని మళ్లించాల్సిన అవసరం ఉంది. అనేక వాటర్ ట్యాంకులకు నీళ్లు నిండగానే తెలిసేలా పరికరాలు లేకపోవడంతో వృథాగా పొర్లిపోతున్నాయి.

### 800 ఎకరాల పచ్చదనం

గతంలో లాగా దట్టమైన అడవి లేకపోయినా నగరంలో ఉన్నా పచ్చని ప్రాంతాలలో ఓయూకు ప్రత్యేక స్థానం ఉంది. ఇప్పటికి ఇక్కడ దాదాపు ఎనిమిది వందల ఎకరాల మేరకు పచ్చదనం నిండి ఉంది. వాహనాల రాకపోకలు అధికమవడంతో కాలుష్యం పెరుగుతోంది. చారిత్రక కట్టడమైన ఆర్ట్స్ కళాశాల భవనం తన ప్రాభవాన్ని కాలుష్యం వల్ల కోల్పోతోందని సీనియర్ అధ్యాపకులు ఆవేదన వ్యక్తచేస్తున్నారు. ఓయూలోని ట్రాఫిక్‌ను పూర్తిగా నియంత్రించి మరో మార్గం నిర్మిస్తామని నగర మేయర్ బొంతు రామ్మోహన్ హామీ ఇచ్చారు. దాదాపు సంవత్సరం అయినా ఇప్పటికీ చర్యల్లోనే ఉంది.

### 'పర్యావరణహిత క్లబ్ ఏర్పాటు చేయాలి'

యూనివర్సిటీలో పర్యావరణ పరిరక్షణ కోసం నూతనంగా యూనివర్సిటీ స్థాయిలో నేషన్ క్లబ్‌లను ఏర్పాటు చేసి, కళాశాల స్థాయిలో ఎన్విరాన్‌మెంట్ క్లబ్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని గ్రీన్ ఆడిట్ నిర్వహించిన ఓయూ జంతుశాస్త్రం అధ్యాపకుడు డా.శ్రీనివాసులు, వృక్షశాస్త్రం అధ్యాపకుడు డా.వెంకటరమణ తెలిపారు. ప్రస్తుతం ఓయూలోని హార్టికల్చర్, గ్రీన్‌బెల్టు, గార్డెనింగ్‌లకు సంచాలకుడిగా ప్రొ.చంద్రునాయక్ ఉన్నారు. ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం హరితహారంలో భాగంగా ఓయూ క్యాంపస్‌లో 15 వేల మొక్కలు, ఈ సంవత్సరం దాదాపు మూడు వేల మొక్కలు నాటినట్లు తెలిపారు. చిన్నాపెద్దా కలిసి ప్రాంగణంలో దాదాపు 15వేలకు పైగానే చెట్లుంటాయని చెప్పారు. మొక్కల పెంపకం, వృక్షాల సంరక్షణపై ప్రత్యేక చర్యలు చేపడతామని ఆయన వివరించారు.

### చెట్ల లెక్క పరమాత్మకే తెలుసు!

క్యాంపస్‌లో ఎన్ని చెట్లు ఉన్నాయో కూడా పూర్తిస్థాయి గణాంకాలు లేవు. వందలాది చెట్ల రకాలు, వివరాలు తీయడం కష్టంగానే ఉంది. 30 ఏళ్ల క్రితం గణాంకాల ప్రకారం ఓయూ క్యాంపస్‌లో దాదాపు 970 వృక్ష జాతులున్నాయి. ఆ సంఖ్య 638కి తగ్గిపోయాయని తెలుస్తోంది. ఇందులో 519 వృక్ష జాతులు కాగా, మిగిలినవి 119 గడ్డిజాతి మొక్కలు. 'లెడెబోరియా హైదరాబాదెన్సిస్' అనే చిన్న గడ్డిజాతి మొక్క కేవలం వర్సిటీలో మాత్రమే ఉంటుంది. సాలెపురుగు- 76 రకాలు, సీతాకోక చిలుకలు-45, తూనీగలు- 28, సరీసృపాలు- 22, పక్షులు- 142, క్షీరదాలు- 21 రకాల జీవులు ఓయూలో ఆవాసం చేసుకున్నాయి. ఒక్కపుడు ఓయూలోని అడవుల్లో జింకలు స్వేచ్ఛగా జీవించేవి కానీ జనసంచారం అధికం కావడంతో వాటిని తరలించారు.

# తప్పుడు సిమ్‌లు.. తప్పవు ఊచలు

- దొంగ పత్రాలతో సిమ్ కార్డు తీసుకున్నా, ఇచ్చినా జైలుకే...
- కేంద్రం మార్గదర్శకాలతో సిటీ పోలీసుల కార్యాచరణ
- వినియోగదారుల సేవా కేంద్రాలు... నెట్‌వర్క్ కంపెనీలపైనా కేసులు

ఈనాడు, హైదరాబాద్



తప్పుడు పత్రాలతో సిమ్‌కార్డులు తీసుకున్నా, వాటిని విక్రయించినా... ఇద్దరూ జైలుకు వెళ్లనున్నారు. అంతేకాదు.. సిమ్‌ను పనిచేసేలా చేసిన కస్టమర్ కేర్ నిర్వాహకులనూ పోలీసులు వదలరు. ఉగ్రవాదులు, నేరగాళ్లు విచ్చలవిడిగా సిమ్‌కార్డులను వినియోగిస్తుండడం, ముందస్తుగా యాక్టివేషన్ అయిన కార్డులూ మార్కెట్‌లోకి వస్తుండడంతో సిటీ పోలీసులు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేశారు. హైదరాబాద్, ముంబయి, దిల్లీ, చెన్నై నగరాల్లో వేల సంఖ్యలో ప్రీయాక్టివేటెడ్ సిమ్‌కార్డులు ఉన్నాయన్న నిఘా వర్గాల సమాచారంతో ఇటీవల కేంద్ర ప్రభుత్వం కొత్తగా మార్గదర్శకాలను రూపొందించింది. వీటి ఆధారంగా మొబైల్ కంపెనీల దుకాణాలు, పాన్ డబ్బాలు, కస్టమర్ కేర్ కేంద్రాల్లో పోలీసులు తనిఖీలు నిర్వహించనున్నారు. కొద్దిరోజుల క్రితం 'కాల్ రూటింగ్' కేంద్రంపై దాడులు నిర్వహిస్తే ఇద్దరు నిందితుల వద్ద 778 సిమ్‌కార్డులు పోలీసులకు లభించాయి. ఇకపై వాటి విక్రయం వరకే మాకు సంబంధం అంటూ నెట్‌వర్క్ కంపెనీలు తప్పించుకునే అవకాశాలు లేవని పోలీసులు తెలిపారు.

**ప్రతి పత్రం పక్కాగా...** *సిమ్‌కార్డు కోసం ఇచ్చే పత్రాలు సక్రమంగా ఉండడంతో పాటు కొనుగోలు చేస్తున్న వ్యక్తి ప్రమాణ పత్రం ఉండాలి. సిమ్ కార్డు దరఖాస్తు తీసుకున్నాక విక్రేత సమక్షంలో సంతకం పెట్టాలి. దరఖాస్తులో అతికించిన ఫొటో, దరఖాస్తుదారుడిని పోల్చుకున్నాకే విక్రేత/ఏజెంట్ సిమ్‌కార్డును ఇవ్వాలి. సిమ్‌కార్డు ఇచ్చాక 24గంటల్లో సిమ్‌కార్డు పనిచేసేందుకు వెసులుబాటు కల్పించే కస్టమర్ కేర్ కేంద్రం కూడా దరఖాస్తుదారు వివరాలన్నీ మరోమారు క్షుణ్నంగా పరిశీలించాలి. కస్టమర్ కేర్ ప్రతినిధులకు అనుమానం వస్తే... సిమ్‌కార్డును యాక్టివేట్ చేయకుండా ఈ విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లాలి. లేని పక్షంలో టెర్మ్(టెలికాం ఎన్‌ఫోర్స్‌మెంట్ రీసోర్స్ మోనిటరింగ్ సెల్)కు సమాచారం ఇవ్వాలి. ఇవన్నీ చేయని పక్షంలో పోలీసులు తనిఖీలు నిర్వహించినప్పుడు కస్టమర్ కేర్* సెంటర్‌లో ఎవరు విధులు నిర్వహిస్తున్నారో వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేస్తారు. ఇటీవల సైబర్‌క్రైమ్ పోలీసులు ఇద్దరు నేరగాళ్లను పట్టుకుంటే ఒకరి వద్ద 268, మరొకరి వద్ద 560 సిమ్‌కార్డులు లభించాయి. ఇవన్నీ ప్రీ-యాక్టివేటెడ్ కార్డులే.. అంటే అంతకుముందు వేరే వ్యక్తుల పేరుమీద ఇవన్నీ తీసుకుని ఉంటారని పోలీసు అధికారులు తెలిపారు.

**మా సిమ్‌కార్డులే అమ్ముడు పోవాలని...** స్మార్ట్‌ఫోన్ల విక్రయాలు పెరుగుతుండడంతో సిమ్ కార్డులకు గిరాకీ పెరిగింది. ధ్రువీకరణ పత్రాలుంటేనే వాటిని వినియోగదారులకు ఇవ్వాలి. మొబైల్ నెట్‌వర్క్ సంస్థల మధ్య విపరీతమైన పోటీ ఏర్పడటంతో సిమ్ కార్డుల విక్రయాలను పెంచుకోవాలన్న లక్ష్యంతో సంచార విక్రయాలను మొదలు పెట్టారు. వీటికీ లక్ష్యాలు విధించడంతో మార్కెటింగ్ సిబ్బంది రోజుకు కనీసం వంద కార్డులైనా విక్రయించాలన్న ఉద్దేశంతో ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేకున్నా ఇస్తున్నారు. వీటిని నేరగాళ్లు, ఉగ్రవాద సంస్థలు వినియోగిస్తున్నారంటూ కేంద్ర నిఘా సంస్థ హెచ్చరించడతో ధ్రువీకరణ పత్రాలు కచ్చితంగా కావాలంటూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆయా కంపెనీలు ముందుగానే ఉపయోగంలో ఉన్నవి (ప్రీయాక్టివేటెడ్) అందిస్తున్నాయి. ఒక్క వినియోగదారుడు ఉంటే చాలు... సదరు వినియోగదారుడి పేరుమీద సిమ్ కార్డులు యాక్టివేట్ చేస్తున్నారు. అత్యవసరంగా సిమ్‌కార్డు అవసరం ఉన్నవారు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకపోయినా సరే... వారికి వాటిని ఇచ్చేస్తున్నారు. అవి తక్షణం పని చేస్తున్నాయి. నేరాలకు పాల్పడే ముఠాలు, అంతరాష్ట్ర ముఠా సభ్యులు హైదరాబాద్, సైబరాబాద్ పరిధుల్లో నివాసముంటూ ప్రీయాక్టివేటెడ్ సిమ్ కార్డులను తీసుకుంటున్నారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ల పరిధుల్లో సంచలనం సృష్టించిన నేరాల్లో నిందితులు ప్రీయాక్టివేటెడ్ సిమ్‌కార్డులను వినియోగించారని పోలీసులు గుర్తించారు. పోలీసుల ఎదురు కాల్పుల్లో ఏడాది క్రితం మరణించిన గ్యాంగ్‌స్టర్ నయీం వద్ద 500కుపైగా కార్డులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

### దేశభద్రతకు కచ్చితంగా ముప్పే...

**-ఎం.మహేందర్‌రెడ్డి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్**

ప్రీయాక్టివేటెడ్ సిమ్‌కార్డులు దేశభద్రతకు ముప్పుగా మారే ప్రమాదం ఉంది. వీరు ప్రీయాక్టివేటెడ్ సిమ్ కార్డులను ఎక్కువ మొత్తానికి కొంటున్నారు. దిల్లీ నగరంలో సైబర్ నేరగాళ్లు వందల సంఖ్యలో వీటిని వినియోగిస్తున్నారు. కొత్త మార్గదర్శకాల నేపథ్యంలో నిబంధనలు పాటించని వారిపై చట్టపరంగా చర్యలు చేపట్టనున్నాం. ఆకస్మిక తనిఖీలు నిర్వహించడంతో పాటు నేరగాళ్లకు సిమ్‌కార్డులు ఇచ్చిన కంపెనీలపైనా కేసులు నమోదు చేస్తాం.

# కాదేదీ వ్యర్థం.. ఉంది ఓ అర్థం!

**సేంద్రియ ఎరువులు తయారుచేస్తోన్న రైల్వే**

**కార్యాలయాలు, భవనాల తోటలకు వినియోగం**

కాచిగూడ, న్యూస్‌టుడే

తగిన దృష్టి పెట్టాలేగాని ఏదీ నిరుపయోగం కాదు.. ఏదీ వృథాగా పడేసేది కాదు. 'చెత్త' అనే పేరు వింటేనే పనికిరానిదిగా భావిస్తుంటాం. కానీ అదే చెత్తతో ఎరువు తయారుచేయొచ్చు. విద్యుత్తు ఉత్పత్తి చేయొచ్చు. సరిగ్గా దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ కూడా అదే ఆలోచన చేసింది. కాచిగూడ రైల్వే స్టేషన్, రైల్వే కాలనీల్లోని అధికారులు, సిబ్బంది నివాసాలు, రైల్వే క్యాంటీన్ల నుంచి సేకరించిన కూరగాయలు, ఆహార పదార్థాల వ్యర్థాలతో సేంద్రియ ఎరువులను తయారుచేస్తోంది. దానిని రైల్వే ఉన్నతాధికారుల కార్యాలయాలు, నివాసాలలోని తోటల్లో వినియోగిస్తోంది. దీని వల్ల ఆర్థికంగానూ ప్రయోజనం చేకూరుతోంది. వ్యర్థాలను సుదూర ప్రాంతంలో ఉన్న జవహర్‌నగర్ డంపింగ్ యార్డుకు తరలించే అవస్థ తప్పింది.



ఆహ్లాదకరంగా సికింద్రాబాద్ రైల్వే పరిసరాలు

### బెంగళూర్ నుంచి కొనుగోలు

కాచిగూడ రైల్వే క్వార్టర్స్, రైల్వే క్యాంటీన్ల వద్ద కూరగాయలు, తినుబండారాల వ్యర్థాలు పేరుకుపోయి గతంలో అపరిశుభ్ర వాతావరణం ఏర్పడేది. వీటితో స్థానికంగా దుర్గంధం వ్యాపించేది. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ఈ స్టేషన్‌ను సందర్శించిన అప్పటి దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజనల్ మేనేజర్ (డీఆర్‌ఎం) అరుణాసింగ్ ఈ సమస్యకు పరిష్కారాన్ని కనుగొనాలని అధికారులకు సూచించారు. వ్యర్థాలతో సేంద్రియ ఎరువులను తయారుచేయొచ్చని అధికారులు ప్రతిపాదించారు. బెంగళూర్‌లోని ప్రైవేట్ సంస్థను సంప్రదించి రూ.5 లక్షల వ్యయంతో రీ కంపోస్ట్ యంత్రాన్ని ఈ యేడాది జనవరిలో కొనుగోలు చేశారు. దీనిని కాచిగూడ రైల్వే స్టేషన్ వద్ద ఏర్పాటు చేసి నిర్వహణను రైల్వే ఆరోగ్య, పారిశుద్ధ్య విభాగానికి అప్పగించారు. దీంతో ఎరువు తయారుచేస్తున్నారు.



రీ కంపోస్టింగ్ యంత్రం

### 3 టన్నుల వరకు



తయారైన సేంద్రియ ఎరువు

రైల్వే వారు రీ కంపోస్ట్ యంత్రాన్ని కొనుగోలు చేయక ముందు ప్రతి నెలా కాచిగూడ స్టేషన్, క్వార్టర్ల ద్వారా 12 లారీల వరకు చెత్త, వ్యర్థాలు వచ్చేవి. వీటిని 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న జవహర్ నగర్ డంపింగ్ యార్డుకు తరలించేవారు. తద్వారా మానవ వనరుల సమయం, ఇంధనం వృథా అయ్యేది. ప్రస్తుతం వ్యర్థాలను రోజుకు 125 కిలోల వరకు రీ కంపోస్ట్ యంత్రంలో వేస్తున్నారు. యంత్రంలోని బ్యాక్టీరియా, తేమ, వేడి ప్రక్రియతో 25 నుంచి 30 కిలోల వరకు పొడి ఎరువు తయారవుతుంది. నెలకు నాలుగు క్వింటాళ్ల చొప్పున ఎరువు తయారవుతోంది. ఈ ఆగస్టు నాటికి మొత్తంగా 3 టన్నుల వరకు తయారు చేశారు. బహిరంగ మార్కెట్లో దీని విలువ రూ.2 లక్షల వరకు ఉంటుంది.

### సత్ఫలితాలు వస్తున్నాయి



**-సోమరాజు, సీనియర్ హెల్త్ ఇన్‌స్పెక్టర్, కాచిగూడ రైల్వే స్టేషన్**

ఎనిమిది నెలల క్రితం కొనుగోలు చేసిన రీ కంపోస్టింగ్ యంత్రంతో సత్ఫలితాలు వస్తున్నాయి. రైల్వే స్టేషన్, కాలనీల్లో పారిశుద్ధ్యం మరింత మెరుగైంది. చెత్త, వ్యర్థాలను డంపింగ్ యార్డుకు తరలించే సమస్య చాలావరకు తగ్గింది

### కూరగాయల సాగు

ఈ సేంద్రియ ఎరువుతో స్థానికంగా కాచిగూడ రైల్వే స్థలంలో ప్రయోగాత్మకంగా పెసర పంటతో పాటు గోంగూర, పాలకూర, పొట్ల కాయ, బెండ, కాకర సాగు చేస్తున్నారు. అలానే ప్రతి నెలా నాలుగు క్వింటాళ్ల ఎరువును రైల్వే హైదరాబాద్ డివిజన్ ఇంజినీరింగ్ విభాగానికి ఇక్కడి నుంచి పంపిస్తున్నారు. వారు సికింద్రాబాద్ రైల్ నిలయం, హైదరాబాద్ భవన్, సౌత్ లాలాగూడలోని రైల్వే జీఎం, డీఆర్‌ఎంలు, ప్రిన్సిపల్ చీఫ్ ఇంజినీర్, రైల్వే సేఫ్టీ కార్యాలయాలు, ఆవాసాలలో గల తోటల్లోని మొక్కలకు వినియోగిస్తున్నారు. తద్వారా రసాయన ఎరువుల కొనుగోలు చాలా వరకు తగ్గిపోయింది. పర్యావరణ హితమూ సాధ్యమవుతోంది.



కాచిగూడలో సాగు చేస్తున్న పెసర

# ధర్మం.. అధర్మంగా!

- లక్షలు దోచుకుంటున్న నకిలీ సేవా సంస్థలు
- ఉద్యోగస్థులను నియమించుకుని మరీ వసూళ్లు




హైదరాబాద్, న్యూస్‌టుడే

'తల్లిదండ్రులు లేని అనాథలకు ఎంతో కొంత సహాయం చేయండి...', 'విద్యార్థులకు ఆర్థికస్థోమత లేక చదువును మధ్యలో ఆపేస్తున్నారు. వారికి చేదోడుగా నిలవండి.' 'మలివయసులో బతకలేక జీవితంతో పోరాటం చేస్తున్న వృద్ధులకు మీరు చేసే సహాయం ఓ పూట తిండి ఖర్చుకు వస్తుంద'నే అమాయకపు పలకరింపులు మీకు ఎదురయ్యాయా? అయ్యో పాపం... అంటూ జేబులో ఉన్నది 'ధర్మం' చేసేముందు కాస్త పరిశీలన చేయాల్సిన అవసరం ఉంది. చిన్నసహాయమైనా అనాథలకు చేరుతుందా? అంటే పూర్తిగా అవును అని చెప్పలేని స్థితి. ట్రాఫిక్‌లో ఎక్కడపడితే అక్కడ అడ్డుతగిలి అమాయపు మాటలతో అమ్మాయిలు తీసుకునే 'ధర్మం' వారి కడుపునింపుకోవడానికేనని మరువద్దు. కొన్ని నకిలీ సేవా సంస్థలు స్థాపించుకుని సేవల పేరుతో ఇష్టారాజ్యంగా దోచుకుంటున్నారనే విషయం ఓ జాతీయ సంస్థ చేసిన సర్వేలో బట్టబయలైంది. ఎన్ని సేవా సంస్థలు నిజమైన సేవలందిస్తున్నాయన్న లెక్కలు ప్రభుత్వం వద్ద లేవని వివరించింది. నిత్యం ఎక్కడో ఒక చోట వెలుస్తున్న అక్రమ సేవా సంస్థలపై అధికారుల నిఘా లేకపోతే కోట్లాది రూపాయాలు అప్పనంగా అక్రమార్కుల చేతిలోకి వెళ్తాయని వివరించింది.

### ఉద్యోగులను నియమించుకుని..

గ్రేటర్‌లో కొన్ని సేవా సంస్థలు డబ్బులు వసూలు చేయడానికి ఉద్యోగులను నియమించుకుంటున్నారు. వీరు ట్రాఫిక్ సిగ్నళ్లు, బస్టాప్‌లు, పార్కుల్లో ఇలా ఎక్కడపడితే అక్కడ కనిపించిన వారిని వదల్లకుండా అమాయక మొహాన్ని పెట్టి స్వచ్ఛంద సంస్థల్లోని అనాథలకు తోచినంత సహాయం చేయండని బతిమిలాడుతారు. ఇచ్చేంత వరకు అక్కడి నుంచి కదల్లరు. ఎంతో కొంత తీసుకుని వెళ్తారు. ఎందుకంటే వీరు ఉద్యోగస్తులు. సదరు ట్రస్టీ వారు టార్గెట్ పెట్టడంతో రోజుకు కనీసం రూ.వెయ్యి రూపాయలైనా సేవల పేరుతో అడుక్కోవాలి. అలా అయితేనే వీరి నెలసరి వేతనం చేతికందుతోంది. అది కూడా రూ.5 నుంచి 7వేలు మాత్రమే. యువతులు, యువకులు మహిళలు, పురుషులు, మైనర్లను కూడా ఉద్యోగులుగా చేర్చుకుని వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఇలా నగరంలో నిత్యం సుమారు 200 మంది దాక ఉపాధి పొందుతున్నారనే విషయాలు వెలుగులోకి వచ్చాయి. మూడేళ్ల కిందట రామాంతాపూర్‌లో ఓ స్వచ్ఛంద సంస్థ అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. ఆ సంస్థ యువతి అనాథ పిల్లల కోసం సహాయం చేయమని చెప్పడంతో.. సదరు దానకర్ణుడు.. సంస్థ కార్డు ఇస్తే... తన మనవరాలి జన్మదిన వేడుకలు అనాథ పిల్లల నడుమ జరుపుతామని చెప్పడంతో సదరు యువతి కంగుతిని నోటికొచ్చిన చిరునామాను చెప్పింది. మరుసటి రోజు అదే చిరునామా ప్రకారం వెళితే అక్కడ ఓ ఖాళీ స్థలంలో టీ కొట్టు ఉంది. సేవల పేరుతో దోచుకుంటున్నాడని అంబర్‌పేట పోలీస్ ఠాణాలో ఫిర్యాదు చేశారు. అప్పట్లో ఈ ఉదంతం పెను సంచలనంగా మారింది. ఆ తరువాత కాలంలో ఎన్నో సేవాసంస్థలపై ఆరోపణలు వచ్చిన అధికారులు పెడచెవిన పెడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఏదైనా ఘటన జరిగితే కానీ అధికారులు దర్యాప్తు చేపట్టరని పలువురు దాతలు విమర్శిస్తున్నారు.

### బడా కంపెనీలను సైతం..

ఉద్యోగులు తక్కువ మొత్తంలో వసూలు చేస్తే ఆయా సేవా సంస్థల నిర్వాహకులు మాత్రం కారులో హుందాగా వెళ్తూ వేలు, లక్షల రూపాయలు వసూళ్లు చేస్తున్నారని సర్వే వెల్లడించింది. ముఖ్యంగా హైదరాబాద్ కేంద్రంగా నడుస్తున్న ఎన్‌ఆర్‌ఐ ట్రస్టులు, కులాలు, విద్యా, మెడికల్‌తో పాటు పలు పేర్లతో స్థాపించుకుని రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నారని వివరించింది. వాటిలో సగం మాత్రమే సేవలకు వినియోగిస్తూ మిగిలిన డబ్బులను వెనుకేసుకుంటున్నారని పేర్కొంది. ట్రస్టుల అక్రమ వ్యవహార కార్యకలాపాలు కోల్‌కతాలోనే అధికంగా కొనసాగుతున్నాయి. తరువాత స్థానంలో బెంగళూరు, చెన్నై ఇంకా పలు నగరాలు ఉన్నాయి. ఎన్‌ఆర్‌ఐల పేరుతో ముంబయి, బెంగళూరు, హైదరాబాద్‌లో ఉన్నాయని వివరించింది.

# ప్రతిభ



## ముఖ్యమైన తేదీలు

★ యూపీఎస్సీలోని వివిధ ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: 31 ఆగస్టు

★ ఇంటెలిజెన్స్ బ్యూరోలోని ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: 2 సెప్టెంబరు

★ నిట్ రూర్కెలాలోని ఉద్యోగాలకు చివరి తేది: 11 సెప్టెంబరు

★ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో నాన్‌టీచింగ్ పోస్టులకు: 18 సెప్టెంబరు

# 3562 ప్రొబేషనరీ ఆఫీసర్లు

ఉద్యోగాలు Jobs

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ ప్రొబేషనరీ ఆఫీసర్లు/ మేనేజ్‌మెంట్ ట్రెయినీస్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ మొత్తం ఖాళీలు: 3562

★ అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 20 నుంచి 30 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు అయిదు సంవత్సరాలు, ఓబీసీ (నాన్ క్రీమీ లేయర్) అభ్యర్థులకు మూడు సంవత్సరాలు, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు పది సంవత్సరాలు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.

★ ఎంపిక: ఆన్‌లైన్ రాతపరీక్ష (ప్రిలిమ్స్, మెయిన్), ఇంటర్వ్యూ ఆధారంగా.

★ **పరీక్ష విధానం:**

★ **ప్రిలిమినరీ ఎగ్జామినేషన్:** ఇంగ్లిష్ లాంగ్వేజ్ (30 ప్రశ్నలు, 30 మార్కులు), క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ (35 ప్రశ్నలు, 35 మార్కులు), రీజనింగ్ ఎబిలిటీ (35 ప్రశ్నలు, 35 మార్కులు) నుంచి మొత్తం 100 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు: 100. కాల వ్యవధి: 1 గంట.

★ **మెయిన్ ఎగ్జామినేషన్:** రీజనింగ్ అండ్ కంప్యూటర్ ఆప్టిట్యూడ్ (45 ప్రశ్నలు, 60 మార్కులు, 60 నిమిషాలు), జనరల్/ ఎకానమీ/ బ్యాంకింగ్ అవేర్‌నెస్ (40 ప్రశ్నలు, 40 మార్కులు, 35 నిమిషాలు), ఇంగ్లిష్ లాంగ్వేజ్ (35 ప్రశ్నలు, 40 మార్కులు, 40 నిమిషాలు), డేటా అనాలిసిస్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్ (35 ప్రశ్నలు, 60 మార్కులు, 45 నిమిషాలు) నుంచి మొత్తం 155 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు 200. కాల వ్యవధి: 3 గంటలు. ఇవి కాక ఇంగ్లిష్ లాంగ్వేజ్ (లెటర్ రైటింగ్ అండ్ ఎస్సే) నుంచి 25 మార్కులకు రెండు ప్రశ్నలు ఇస్తారు. దీనికి 30 నిమిషాల వ్యవధి ఉంటుంది.

★ ప్రిలిమ్స్, మెయిన్స్ రెండింటిలో నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది.

★ దరఖాస్తు రుసుము: ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.100, ఇతరులు రూ.600 దరఖాస్తు రుసుమును ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా చెల్లించాల్సి ఉంటుంది.

★ ప్రిలిమినరీ పరీక్ష తేదీలు: అక్టోబరు 7, 8, 14, 15

★ మెయిన్ ఎగ్జామినేషన్: 26 నవంబరు

★ తెలుగు రాష్ట్రాలకు పరీక్ష కేంద్రాలు (ప్రిలిమ్స్): చీరాల, చిత్తూరు, గుంటూరు, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, పుత్తూరు, రాజమండ్రి, శ్రీకాకుళం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.

★ మెయిన్స్: గుంటూరు, కర్నూలు, విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

★ చివరి తేది: **5 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **www.ibps.in**

## యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ మొత్తం ఖాళీలు: 15.

★ డాక్యుమెంటేషన్ కమ్ టెక్నికల్ అసిస్టెంట్/ లైబ్రేరియన్ - 1.

★ సీనియర్ అసిస్టెంట్ - 2 (ఏదైనా డిగ్రీతోపాటు సంబంధిత విభాగంలో అనుభవం అవసరం).

★ జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ - 1.

★ స్టెనోగ్రాఫర్ - 4 (ఏదైనా డిగ్రీతోపాటు లోయర్ స్టెనోగ్రఫీ, టైప్ రైటింగ్‌లో సర్టిఫికెట్, కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం).

★ ల్యాబొరేటరీ అటెండెంట్ - 1.

★ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 2. (లైబ్రరీ సైన్స్/ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్‌లో 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ లేదా తత్సమాన అర్హతతోపాటు అనుభవం ఉండాలి. కంప్యూటర్ అప్లికేషన్‌లో డిప్లొమా ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.

★ జూనియర్ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 1.

★ లైబ్రరీ అటెండెంట్ - 2 (ఎస్ఎస్‌సీ లేదా తత్సమాన అర్హతతోపాటు సంబంధిత విభాగంలో సర్టిఫికెట్ అవసరం).

★ మెస్ సూపర్‌వైజర్ - 1.

★ దరఖాస్తు: 18 ఆగస్టు నుంచి 18 సెప్టెంబరు వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

★ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేది: **29 సెప్టెంబరు**

★ వెబ్‌సైట్: **uohyd.ac.in**

## ఎగ్జిక్యూటివ్‌లు

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ కింది ఎగ్జిక్యూటివ్ పోస్టులను భర్తీ చేయనుంది.

★ హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ - 20

★ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ - 5

★ అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ - 2

★ ఎంపిక: యూజీసీ - నెట్ నవంబరు 2017లో సాధించిన స్కోరు ఆధారంగా.

★ అర్హతలు, వయసు మొదలైన పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడొచ్చు.

★ వెబ్‌సైట్: **www.ongcindia.com**

## ఇంటెలిజెన్స్ బ్యూరోలో 1300 ఖాళీలు



కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇంటెలిజెన్స్ బ్యూరో అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ గ్రేడ్-2/ ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ 2017 కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ **పోస్టు పేరు:** అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్/ ఎగ్జిక్యూటివ్

★ **ఖాళీలు:** 1300 (అన్ రిజర్వ్‌డ్ - 951, ఓబీసీ - 184, ఎస్సీ - 109, ఎస్టీ - 56).

★ **అర్హత:** ఏదైనా గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉంటే మంచిది.

★ **వయసు:** 18 నుంచి 27 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్లు, ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.

★ **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ **పరీక్ష విధానం:** టైర్ - 1, టైర్ - 2 అనే రెండు రాత పరీక్షలు నిర్వహిస్తారు.

★ **టైర్ – 1:** ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ ఎనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. 100 మార్కులు. వ్యవధి: 60 నిమిషాలు. నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది. టైర్ - 1 లో అర్హత సాధించిన అభ్యర్థులకు టైర్ - 2 పరీక్ష నిర్వహిస్తారు.

★ **టైర్ – 2:** డిస్క్రిప్టివ్ తరహాలో ఉంటుంది. ఎంపిక చేసిన అంశంపై ఎస్సే రాయాల్సి ఉంటుంది (దీనికి కేటాయించిన మార్కులు 30). మరో ప్రశ్నగా 20 మార్కులకు ఇంగ్లిష్ కాంప్రెహెన్షన్ అండ్ ప్రిసైజ్ రైటింగ్ ఉంటుంది. మొత్తం వ్యవధి - 60 నిమిషాలు.

★ టైర్ - 2లో అర్హత సాధించిన అభ్యర్థులకు 100 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.

★ తెలుగు రాష్ట్రాలకు పరీక్ష కేంద్రాలు: విజయవాడ, హైదరాబాద్.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ చివరి తేది: **2 సెప్టెంబరు**

★ వెబ్‌సైట్: **www.mha.nic.in**

## ప్రవేశాలు — యూజీసీ నెట్ - 2017

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్/ జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ అర్హత కోసం నిర్వహించే యూజీసీ - నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నవంబరు 2017)కు నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ అర్హత: హ్యూమానిటీస్/ సోషల్ సైన్స్/ మేనేజ్‌మెంట్/ సైన్స్/ ఆర్ట్స్ విభాగాల్లో 55 శాతం మార్కులతో పీజీ లేదా తత్సమాన అర్హత అవసరం.

★ వయసు: అసిస్టెంట్ పోస్టులకు గరిష్ఠ వయోపరిమితి లేదు. జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయసు 1 నవంబరు 2017 నాటికి 28 సంవత్సరాలకు మించకూడదు.

★ పరీక్ష ఫీజు: జనరల్ అభ్యర్థులు రూ.1000, ఓబీసీ అభ్యర్థులు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.250 పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

★ పరీక్ష విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే ఈ పరీక్షలో మొత్తం మూడు పేపర్లు ఉంటాయి.

★ పేపర్ - 1: 50 ప్రశ్నలు, 100 మార్కులు, సమయం 1 గంట 15 నిమిషాలు.

★ పేపర్ - 2: 50 ప్రశ్నలు, 100 మార్కులు, సమయం 1 గంట 15 నిమిషాలు

★ పేపర్ - 3: మొత్తం మార్కులు 150. 75 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి 2.30 గంటలు.

★ తెలుగు రాష్ట్రాలకు పరీక్షా కేంద్రాలు: గుంటూరు, తిరుపతి, విశాఖపట్నం, హైదరాబాద్, వరంగల్.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ పరీక్ష తేది: 5 నవంబరు

★ చివరి తేది: **11 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **cbsenet.nic.in**

## నిట్, రూర్కెలాలో 203 ఖాళీలు

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రూర్కెలా ఇంజినీరింగ్, ఆర్కిటెక్చర్, సైన్స్, హ్యూమానిటీస్, మేనేజ్‌మెంట్ విభాగాల్లో ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✲ మొత్తం ఖాళీలు: 203 (అన్‌రిజర్వ్‌డ్ - 55, ఎస్సీ - 40, ఎస్టీ - 26, ఓబీసీ - 82)

✲ అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్

✲ ఖాళీ ఉన్న విభాగాలు/ స్పెషలైజేషన్స్/ అకడెమిక్ గ్రూప్‌లు: బయోటెక్నాలజీ అండ్ మెడికల్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్, కెమికల్ ఇంజినీరింగ్, సెరామిక్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, కెమిస్ట్రీ, ఎర్త్ అండ్ అట్మాస్ఫియరిక్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ఫుడ్ ప్రాసెస్ ఇంజినీరింగ్, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, ఇండస్ట్రియల్ డిజైన్, లైఫ్ సైన్స్, మ్యాథమెటిక్స్, మెకానికల్ ఇంజినీరింగ్, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్, మైనింగ్ ఇంజినీరింగ్, ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, ఫిజిక్స్ అండ్ ఆస్ట్రానమీ, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్.

**అర్హతలు:** ఇంజినీరింగ్ విభాగంలో పోస్టులకు ప్రథమ శ్రేణి మార్కులతో సంబంధిత విభాగంలో బీఈ/ బీటెక్ ఉత్తీర్ణులై ఉండాలి.

★ ఇండస్ట్రియల్ డిజైన్‌కి 60 శాతం మార్కులతో బీటెక్/ బీడీఈఎస్‌తోపాటు సంబంధిత విభాగంలో పీహెచ్‌డీ అవసరం.

★ ఆర్కిటెక్చర్ విభాగానికి ప్రథమ శ్రేణిలో బీఆర్క్, ఎంఆర్క్/ పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ సైన్స్/ హ్యూమానిటీస్, సోషల్ సైన్సెస్ విభాగాలకు సంబంధిత విభాగంలో ప్రథమ శ్రేణి మార్కులతో మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ పోస్టులకు మేనేజ్‌మెంట్‌లో ప్రథమ శ్రేణి మార్కులతో ఎంబీఏ/ పీడీడీబీఎంతోపాటు పీహెచ్‌డీ అవసరం.

★ ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

చివరి తేది: **11 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **nitrkl.ac.in**

## యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఆన్‌లైన్ రిక్రూట్‌మెంట్ అప్లికేషన్ ద్వారా కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ అసిస్టెంట్ డైరెక్టర్ (కెమిస్ట్రీ) - 1.

★ అసిస్టెంట్ ఇంజినీర్ (ఎలక్ట్రికల్ - 1, మెకానికల్ - 2).

★ స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ (అనాటమీ - 8, అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ - 13, ఆప్తల్మాలజీ - 3, ఆర్థోపెడిక్స్ - 1, పీడియాట్రిక్ కార్డియాలజీ - 2, రేడియో థెరపీ - 10).

★ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ - 6.

★ డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ - 5.

★ లెక్చరర్ (మెకానికల్ - 1, ఎలక్ట్రికల్ - 1).

★ అర్హతలు, వయసు మొదలైన వివరాల కోసం వెబ్‌సైట్ చూడొచ్చు.

★ ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.

★ చివరి తేది: **31 ఆగస్టు**

★ వెబ్‌సైట్: **www.upsconline.nic.in**

## ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ సబ్‌ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ ఖాళీలు: సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) - 21.

★ అర్హత: మెట్రిక్యులేషన్/ తత్సమాన ఉత్తీర్ణతతోపాటు సివిల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా అవసరం.

★ వయసు: 20 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో. ★ చివరి తేది: **22 సెప్టెంబరు**

★ వెబ్‌సైట్: **www.itbpolice.nic.in**

Mail your feedback to
pratibhadesk@eenadu.net

# IBPS - RRBs Recruitment

No. of Questions: 80 | Maximum Marks: 80 | Time: 45 Mts.

ప్రతిభ

# IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

**Directions (Q.66 - 70):** Study the following information carefully to answer the given questions.

In a college, there were 700 students in 2012. The college offers Engineering in five specializations - Computer Science, Civil, Electrical, Mechanical and Biotechnology. Out of the total number of male students in the college, 30% study Computer Science, 15% study Civil, 18% study Electrical, 12% study Mechanical and the remaining students study Biotechnology. Out of the total number of female students in the college, 35% study Computer Science, 5% study Civil, 20% study Electrical and 15% Study Mechanical. There are 75 female students in Biotechnology.

**66.** The number of male students in Biotechnology is what percent more than the number of female students studying in the same course?

1) $35\frac{1}{2}$ 2) $37\frac{1}{6}$ 3) $33\frac{1}{3}$
4) $35\frac{1}{8}$ 5) $34\frac{1}{6}$

**67.** What is the respective ratio between the male students in Computer Science and the number of female students studying in the same course?



1) 15 : 8 2) 13 : 9 3) 8 : 7
4) 10 : 9 5) 4 : 3

**68.** What is the difference between the total number of female students in Electrical and Mechanical together and total number of males studying in the same courses together?

1) 12 2) 19 3) 15
4) 11 5) 17

**69.** The total number of male students in Civil and Computer Science together is what percent of the total number of students (male and female) studying in these two courses together?

1) 66 2) 62.5 3) 64
4) 65 5) 60

**70.** What is the average number of students (male and female) in Mechanical and Biotechnology?

1) 132 2) 124 3) 134
4) 128 5) 138

**Directions (Q.71 - 75):** What approximate value will come in place of the question mark (?) in the following questions? (You are not expected to calculate the exact value.)

**71.** 465.84 + 764.86 – 211.99 = ?
1) 1100 2) 1080 3) 1000
4) 1020 5) 1060

**72.** 149.9% of 149.9 + 149.9 = ?
1) 375 2) 400 3) 350
4) 425 5) 450

**73.** $3001 \times 749 \div 1001 - 1399 = ?$
1) 650 2) 700 3) 950
4) 850 5) 1000

**74.** $\sqrt{2642} - \sqrt{1156} + \sqrt{459} = ?$
1) 50 2) 90 3) 40
4) 20 5) 30

**75.** $\frac{901}{29} \times \frac{91}{301} \div \frac{51}{599} = ?$
1) 140 2) 120 3) 60
4) 80 5) 110

**76.** A man sold a wristwatch for Rs.2,400 at a loss of twenty five percent. At what rate should he have sold the wrist-watch to earn a profit of twenty five percent?
1) Rs.3,600 2) Rs.4,000
3) Rs.3,500 4) Rs.3,800
5) None of these

**77.** The average of five numbers is 56. If the average of first four numbers is 54, what is the value of the fifth number?
1) 68 2) 72 3) 56
4) 64 5) None of these

**78.** If a number is added to seven-ninth of thirty five percent of 900, the value so obtained is 325. What is the number?
1) 60 2) 120 3) 90
4) 180 5) None of these

**79.** The ratio between the three angles of a quadrilateral is 1 : 4 : 5 respectively. The value of the fourth angle of the quadrilateral is 60°. What is the difference between the value of the largest and the smallest angles of the quadrilateral?
1) 120° 2) 90° 3) 110°
4) 100° 5) None of these

**80.** What least number should be subtracted from 1740, so that it will be completely divisible by 88?
1) 156 2) 68 3) 58
4) 146 5) None of these

**Key**

| | | | | |
|---|---|---|---|---|
| 66-3 | 69-5 | 72-1 | 75-5 | 78-5 |
| 67-3 | 70-3 | 73-4 | 76-2 | 79-1 |
| 68-3 | 71-4 | 74-3 | 77-4 | 80-2. |

## Explanations

**1.** A ≤ R ≤ N = G ≥ T > S

**Conclusions**

I. A < S: Not True

II. A = S: Not True

**(2-3):**

C > R ≤ E = T

R < Y; U ≥ E

C > R < Y

Y > R ≤ E ≤ U

C > R ≤ E = T ≤ U

**2. Conclusions**

I. C > Y: Not True

II. U ≥ Y: Not True

**3. Conclusions**

I. U ≥ R: True

II. T ≤ U: True

**(4 – 5):**

P ≥ R = B ≤ S

C ≤ B > Z

P ≥ R = B > Z

Z < R = B ≤ S

C ≤ B ≤ S

**4. Conclusions**

I. Z = P: Not True

II. S ≤ Z: Not True

**5. Conclusions**

I. C < S: Not True II. C = S: Not True

C is either smaller than or equal to S. Therefore, either Conclusion I or Conclusion II follows.

**6.**

$L \xrightarrow{+3} O \xrightarrow{-5} J$

$F \xrightarrow{+3} I \xrightarrow{-5} D$

$R \xrightarrow{+3} U \xrightarrow{-5} P$

$I \xrightarrow{+3} L \xrightarrow{+2} N$

$C \xrightarrow{+3} F \xrightarrow{-5} A$

**7.**

$B \xrightarrow{+1} C \xrightarrow{+2} E \xrightarrow{+3} H \xrightarrow{+4} L \xrightarrow{+5} \boxed{Q}$

**(8 – 10):**

| | |
|---|---|
| 7th | G |
| 6th | C |
| 5th | D |
| 4th | A |
| 3rd | F |
| 2nd | E |
| 1st | B |

**8.** G lives on the topmost floor.

**9.** C lives immediately above D's floor.

**10.** F, D. B and G live on odd numbered floor. C lives on even numbered floor.

**(11 – 15):**

| Person | Pen | Car | Watch |
|---|---|---|---|
| Suman | Parker | Mica | Samay |
| Mrudula | Cello | City | Citizen |
| Amir | Lamy | Santro | Timex |
| Veena | Lexi | WagonR | Titan |
| Harsh | Pointer | Swift | Fastrack |

**11.** Suman likes Samay watch.

**12.** Harsh likes Pointer pen.

**13.** Harsh likes Fastrack watch.

**14.** Harsh likes Swift car.

**15.** Veena likes Titan watch.

**16.** It is requested to send another type of letter. It implies that format and emphasis of different types of letters is different. Again, it is clearly mentioned to send an official letter rather than semi-official letter on this subject.

Therefore, it is possible to send different types of letters on the same subject.

**17.** Only assumption I is implicit in the statement. The details of passengers are required for booking the tickets.

**18.** Clearly, both the assumptions are implicit in the statement.

**19.** The date of birth of Yasir is February 29. It means he was born in a Leap Year.

**From statement I:**

Leap Year between 2005 and 2011 was 2008.

**From statement II:**

2012 - 4 = 2008 and 2008 was a Leap year.

**20. From statement I:**

Out of 42 students, 38 play both chess and cricket and the remaining four play only cricket. Therefore, no student plays only chess.

**(21-25):**

Left ↑Q ↑R ↑T ↑X ↑U ↑P ↑W ↑V ↑S Right

**21.** V sits seventh to the right of Q.

**22.** Q and S are seated at two extreme ends of the line.

**23.** Three persons - T, X and U - are seated between R and P.

**24.** T sits fifth to the left of V. Q sits fifth to the left of P. X sits fifth to the left of S.

**25.** Seventh from the left ⇒ W

Fifth from the right ⇒ U

P sits exactly between U and W.

**(26 – 30):**

| Day | Person | City |
|---|---|---|
| Monday | R | New York |
| Tuesday | M | Bangkok |
| Wednesday | S | Tokyo |
| Thursday | O | Paris |
| Friday | P | Seoul |
| Saturday | N | Madrid |
| Sunday | Q | London |

**26.** O attended Seminar on Thursday and Thursday – 1 = Wednesday.

N attended Seminar on Saturday and Saturday – 1 = Friday.

Q attended Seminar on Sunday and Sunday – 1 = Saturday.

S attended Seminar on Wednesday and Wednesday – 1 =Tuesday.

M attended Seminar on Tuesday and Tuesday + 2 = Thursday.

**27.** N attended Seminar in Madrid on Saturday.

**28.** P attended Seminar in Seoul on Friday.

**29.** The combination Thursday - O - Paris is correct.

**30.** R attended Seminar in New York on Monday.

M attended Seminar exactly between R and S.

P attended Seminar in Seoul on Friday.

**31.** The inference is definitely false. An example cannot support the inference.


**32.** The inference seems to be false as the use of term 'most' makes the inference doubtful. But the first part talks about the same.

**33.** Clearly, the inference is definitely true.

**34.** The advice is meant for all who are associated with business. Therefore, the inference is probably true.

**35.** In the passage it is mentioned that the author saw the film 'The wizard Oz' three times. It does not imply that he watches most movies more than twice.

**36.**




I. ✔ ✗ II. ✗ ✔

Either I or II follows.

( మిగతా వివరణలు రేపటి పేజీల్లో )

# హాయ్! బుజ్జీ!!

ఏదీ అంతిమ విజయం కాదు, తదుపరి ఆశయం, లక్ష్యం ఎప్పుడూ ఉండాలి, వాటి సాధన కోసమే కష్టించాలి

- అబ్రహం లింకన్

**పదసంపద!**

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Pure = శుద్ధమైన
- మక్కువ = ఇష్టం

## ఒకే ప్రశ్న

'ఫాదర్ ఆఫ్ ఆయుర్వేద' అని ఎవరిని అంటారు?

## నవ్వుల జల్లులు!

తండ్రి: ఎప్పుడూ నిద్రేమిట్రా నీకు?
రవి: మీరే కదా నాన్నా! కలలు కనాలి, వాటిని సాధించాలని చెప్పారు!

- వాడపల్లి నవచరణ రాయుడు, గొల్లలవలస

తండ్రి: వాసూ! ప్రోగ్రెస్ కార్డు నాకు చూపించలేదేం?
వాసు: ఆందోళన కలిగించే విషయాలేమీ మీకు తెలియనివ్వకూడదని డాక్టరుగారు అమ్మకు చెబుతుంటే విన్నా డాడీ!

- పి.వి. రమణకుమార్, చిలకలూరిపేట

# ష్‌ష్‌ష్... సీల్స్ గుర్తుపట్టేస్తాయ్!



'చిన్నీ...' అంటూ అమ్మ మనల్ని పిలిచిందనుకోండి. అది అమ్మ గొంతని మనకు అర్థమైపోతుంది. అలానే మన బంధువులు, చుట్టుపక్కల వారు ఎవరు మాట్లాడినా ఆ గొంతు ఎవరిదో మనం గుర్తుపట్టేస్తాం. ఇది మన మనుషులకు మాత్రమే తెలిసిన విద్య అనుకుంటే పప్పులో కాలేసినట్లేనండోయ్. ఎందుకంటే ఈ పనిని ఓ రకం సీల్‌లు కూడా అవలీలగా చేసేస్తాయట. ఈ మధ్యే పరిశోధనల్లో ఈ గమ్మత్తైన సంగతి తెలిసింది.

❖ సముద్రాల్లో జీవించే సీల్ జలచరాలు తెలుసుగా? వాటిల్లో ఎలిఫెంట్ సీళ్లు అని ఓ రకానివి ఉన్నాయి. వీటిలో మగవాటి ముఖానికి ఏనుగు తొండంలాంటి చిన్న నిర్మాణం ఉండటంతోనే వీటికా పేరు.

❖ సముద్ర తీరాల్లో ఇవి వందల సంఖ్యలో మందలుగా జీవిస్తుంటాయి.

❖ మనం మన చుట్టుపక్కల వారితో ఎలాగైతే కలిసిమెలిసి ఉంటామో అలాగే ఒకే మందలో ఉన్నవన్నీ ఎంతో కలుపుగోలుగా ఉంటాయి.

❖ ఇంకా విచిత్రం ఏమిటంటే ఒక దాని గొంతును మరొకటి చక్కగా గుర్తుపట్టేస్తుంది. వచ్చిన శబ్దాన్ని బట్టి అది ఏ సీల్ చేసిన శబ్దమో కూడా మిగిలిన వాటికి తెలిసిపోతుందట. ఆ ధ్వనిని బట్టి అది ఏం చెప్పాలనుకుంటుందో కూడా అర్థం చేసుకుంటుందట.

❖ ఇక పిల్ల సీళ్లు కూడా వీటి శబ్దాల్ని అనుకరిస్తూ ఒక్కో భావానికీ ఒక్కో రకం శబ్దం చేయటం నేర్చేసుకుంటాయి.

❖ శాస్త్రవేత్తలు ఇవి చేసే ధ్వనులు, వాటికి పక్కవి ఎలా ప్రతిస్పందిస్తున్నాయనే విషయాల్ని రికార్డు చేశారు. దానిపై బోలెడు పరిశోధనలు చేసేసి ఈ చిత్రమైన విషయాల్ని బయటపెట్టారు.

### మీకు తెలుసా?

- సీళ్లన్నింటిలో ఎలిఫెంట్ సీళ్లే పెద్దవి. వీటిలో సదరన్, నార్దర్న్ సీళ్లని మళ్లీ రెండు రకాలు.
- ఇవి మగవి 20 అడుగుల వరకు పొడవు, నాలుగు వేల కేజీలకుపైగా బరువు పెరుగుతాయి. అంటే మనిషికంటే చాలా పెద్దవన్నమాట.
- 20 ఏళ్లకు పైగా బతుకుతాయివి.
- మందకి కొన్ని మగ సీళ్లు నాయకత్వం వహిస్తాయి.
- వీటి జత సీళ్ల కోసం మగవాటి మధ్యలో పెద్ద యుద్ధాలే జరుగుతాయి.

## గణ గణ గణ

ఏంటీ గంట మోత అనకండేం. ఎందుకంటే ఈ గంటకీ మోత మోగేటంత చరిత్ర ఉందండోయ్! అదేంటో తెలుసుకోవాలంటే తెచ్చేసుకోండి..





## గబగబా అనండి!

- SANJEEV'S SIXTH SHEEP IS SICK
- DOUBLE BUBBLE GUM, BUBBLES DOUBLE.

## చిలిపి ప్రశ్న

వినయ్ టూవీలర్‌లో పెట్రోల్ లేకపోయినా వేగంగా వెళుతున్నాడెలా?

- సీహెచ్‌వీవీఎస్ మూర్తి, పాల్వంచ

## భాషకూ సంగీతానికీ సంబంధం ఉందా?



ప్రశ్న: **మనం మాట్లాడే భాషకు, సంగీతానికి ఏదైనా సంబంధం ఉందా?**

**- కె. లావణ్య,** కూచిపూడి

**ఎందుకు? ఏమిటి? ఎలా?**

జవాబు: శాస్త్రజ్ఞుల్లో చాలా మంది భాషకు, సంగీతానికి అవినాభావ సంబంధం ఉందని నిర్ధారణకు వచ్చారు. మానవులకు సంగీతానికి స్వాభావికమైన అభినివేశం లేకపోతే వారు మాట్లాడే మాటల్లో శ్రావ్యత, స్వర మాధుర్యం ఉండేవి కావు. ఆ స్వర మాధుర్యమే లేకుంటే మాట్లాడే మాటలు రోబోల నుంచి వెలువడే మాటల్లా, కేవలం శబ్దాల్లా మాత్రమే ఉండేవి. అవి వారి మనోభావాలు, ఆవేశం, సంతోషం, దుఃఖాల్ని వ్యక్తీకరించ లేకపోయేవి.

మానవుల నోటి నుంచి వెలువడే ప్రతి మాటలో ఉదాత్తమైన ఉచ్చారణ, విరామం, స్వర స్థాయి, శ్రుతి ఉంటాయి. మాటలకు సంబంధించిన ఈ ధర్మాలన్నింటినీ కలిపి భాషా శాస్త్రవేత్తలు స్వర జ్ఞానం అంటారు. కాబట్టి మానవులు మాట్లాడే మాటలకు ఉండే ఈ స్వర జ్ఞానం సంగీతంలోని స్వరాలకు దగ్గరగా ఉంటుందని, దాంతో వారి మాటలు వారి మనసులోని భావాల్ని తెలుపుతూ లయబద్ధంగా ఉంటాయని శాస్త్రజ్ఞుల భావన. 'కొందరు మాట్లాడితే వీణ మీటినట్లుంటుంది' అనే వ్యక్తీకరణను మనం వింటుంటాం. ఇప్పటి వరకు జరిగిన అధ్యయనంలో ప్రపంచంలోని ప్రతి సంస్కృతికి సంబంధించిన భాషను మాట్లాడే మాటల్లో సంగీతపు ఛాయలు లేకుండా లేవు.

**- ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు,** హైదరాబాద్


## సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | 4 | 3 | 7 | | 5 | | | |
| | | 5 | 2 | | 1 | | 4 | |
| | 6 | 2 | | | 4 | 8 | | |
| | | | | | | 4 | 8 | |
| | 8 | | | 7 | | | 3 | |
| | 5 | 9 | | | | | | |
| | | 6 | 9 | | | 5 | 7 | |
| | 7 | | 4 | | 2 | 1 | | |
| | | | 6 | | 7 | 9 | 2 | |

## మొత్తం ఎన్ని?

ఇక్కడున్న బొమ్మలో మొత్తం ఎన్ని చతురస్రాలు ఉన్నాయో లెక్కకట్టగలరా?



## బొమ్మలో ఉన్నవే



బొమ్మలో W ఆంగ్ల అక్షరంతో మొదలయ్యే అంశాలున్నాయి. అవేంటో పట్టుకుని గడుల్లో రాయగలరా?

W

జవాబులు: బొమ్మలో ఉన్నవే: Well. Wheel, Whale, Wolf, Web, Watermelon, Walrus, Wall ఒకే ప్రశ్న: ధన్వంతరి
చిలిపి ప్రశ్న: టూవీలర్ అంటే సైకిల్ కాబట్టి! మొత్తం ఎన్ని: 16

సుడోకు:

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 4 | 3 | 7 | 8 | 5 | 6 | 9 | 2 |
| 8 | 9 | 5 | 2 | 6 | 1 | 3 | 4 | 7 |
| 7 | 6 | 2 | 3 | 9 | 4 | 8 | 5 | 1 |
| 6 | 3 | 7 | 1 | 2 | 9 | 4 | 8 | 5 |
| 4 | 8 | 1 | 5 | 7 | 6 | 2 | 3 | 9 |
| 2 | 5 | 9 | 8 | 4 | 3 | 7 | 1 | 6 |
| 3 | 2 | 6 | 9 | 1 | 8 | 5 | 7 | 4 |
| 9 | 7 | 8 | 4 | 5 | 2 | 1 | 6 | 3 |
| 5 | 1 | 4 | 6 | 3 | 7 | 9 | 2 | 8 |

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

**పరిగి, న్యూస్‌టుడే:** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని చదివితే అన్ని రంగాల్లోనూ రాణిస్తారని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల విద్యాలయం ప్రాంతీయ సమన్వయకర్త పి.భరత్‌బాబు అన్నారు. మంగళవారం విద్యారణ్యపురి గురుకుల విద్యాలయంలో జరిగిన స్వాంతంత్ర వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాల కింద కోట్లాది రూపాయలను అమలు చేస్తోందని చెప్పారు. ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని సమాజంలో పేరు పొందాలని సూచించారు. లక్ష్యం లేకుంటే జీవితంలో నిలదొక్కుకోవడం కష్టమని అన్నారు. విద్యాలయంలో ఉన్న సమస్యలను వచ్చే జనవరి గణతంత్ర దినోత్సవ నాటికి తీర్చేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపల్ సీహెచ్.బాలరాజు మాట్లాడుతూ తల్లిదండ్రులు కంటున్న కలలను సాకారం చేసేందుకు ప్రయత్నించాలని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకుముందు విద్యార్థుల నుంచి భరత్‌బాబు గౌరవ వందనాన్ని స్వీకరించి పాఠశాల స్థాయిలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు.



గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న భరత్‌బాబు

## ఈటీవీలో ఈనాడు

**ఉదయం**

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: వ్యాపారాభివృద్ధికి శ్రీ మహావిష్ణువును ఎలా పూజించాలి?, ఇంట్లో దైవశక్తి పెరిగి శుభాలు జరగడానికి పాటించాల్సిన నియమాలు?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: బృందావనం (రాజేంద్రప్రసాద్, రమ్యకృష్ణ).

**మధ్యాహ్నం**

12-00: అభి'రుచి': మసాలా వంటలు 'చికెన్ పన్నీర్ కర్రీ', 'ప్రాన్స్–65', కారం కారంగా 'పెప్పర్‌ఫిష్', చెఫ్స్ స్పెషల్ 'రాజస్థానిమటన్‌కర్రీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

**సాయంత్రం**

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

**రాత్రి**

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

## ఈటీవీ ప్లస్

**ఉదయం** 11:00 కిక్ రిపీట్

**మధ్యాహ్నం** 12:00 జబర్దస్త్ రిమిక్స్

01:00 మహాతల్లి రిపీట్

01:15 ఫ్రూట్స్ రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు రిపీట్

03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్

03:30 పోవే..పోరా రిపీట్

**సాయంత్రం**

04:30 నా షో నా ఇష్టం

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

**రాత్రి**

07:30 తారక్ మామా అయ్యోరామ

08:00 నా షో నా ఇష్టం

09:00 పటాస్

09:30 అల్లరే అల్లరి

10:00 సరదాగా కాసేపు

10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్

11:00 పటాస్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

## ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 10:30, 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ.9:30, సా. 4:00)
- ★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ.10:00)
- ★ విహారి (మ.12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ (మ.1:30)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (మ.2:00, రా. 7:00)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (మ.2:30, రా.09:30).

## ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొరకని దొంగ (కృష్ణ, రజని), 10-00: మార్నింగ్ షో: ఏది నిజం? (నాగభూషణం. జానకి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: వీడెవడండీ బాబు! (మోహన్‌బాబు శిల్పాశెట్టి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: దెయ్యాలమేడ (కార్తీక్, అంబిక), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: శభాష్ సూరి(ఎన్టీఆర్, కృష్ణకుమారి), 10-00 సెకండ్ షో: దొంగ కోళ్ళు (రాజేంద్రప్రసాద్, సుమలత).

## ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - మష్రూమ్ మసాలా గారెలు, జొన్న గోంగూర పులిహోర, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – మిల్లెట్ సాసేజ్ బ్రాత్, లీఫీ అండ్ వెజ్జి రెడ్ రైస్, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – హెల్తీ పౌడర్ విత్ బనానా, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – మ్యాంగో సలాడ్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - పెసర కట్టు, బెండకాయ వేపుడు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - గోవన్ సోరక్ కర్రీ - గోవన్ క్యూసైన్, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – మాక్రోనీ చీజ్ బాల్స్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - ఫిష్ కలీయ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఫ్రైడ్ బట్టర్ చికెన్, మ.1.00: వావ్ ఏమి రుచి (స్క్వేర్స్ స్పెషల్) – మస్టర్డ్ చికెన్ స్క్వేర్స్, మమోడీప్ మస్టర్డ్ వెజిటబుల్స్, మ.1.30, రా.10.00: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - తోటకూర గారెలు, మ.1.45: ట్రెండీ ట్రీట్స్, మ.2.30: చోటా చెఫ్ – స్ప్రింగ్ ఆనియన్ స్వీట్ కార్న్ పిజ్జా, సా.5.15: స్నాక్స్ – వంకాయ పకోడీ.

## ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

**ఉదయం:** 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయం, చోడవరం, విశాఖ జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్)

## ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

**ఉదయం:** 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30తీర్థయాత్ర: శ్రీ సరస్వతి ఆలయం, అనంతసాగరం, మెదక్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

## ఏ ఛానల్లో ఏముంది.. 16-08-2017

**ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు-కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కళ్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 కృష్ణ.. ముకుంద.. మురారి, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 కృష్ణ వందే జగద్గురుమ్ - శ్రీమైలవరపు శ్రీనివాసరావు (రిపీట్) 02-30 రా..రా..కృష్ణయ్య (రిపీట్) 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 శ్రీకృష్ణలీలామృతం - డాక్యుమెంటరీ (రిపీట్) 05-00 గోపాలుడే.. గోవిందుడు (రిపీట్) + ప్రత్యేక వార్తలు + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 భక్తి చైతన్యం, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 శ్రీకృష్ణ క్షేత్రదర్శిని, 09-30 దేవీసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

**భక్తి TV — ఉదయం:** 06-00 శ్రీవిష్ణు సహస్రం, 06-30 గోవింద నామాలు, 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 మధురాభిషేకం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 గోవిందనామాలు, 06-00 శ్రీవిష్ణుసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 జన్మాష్టమి వైభవం, 09-00 భజరే నందబాలం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

**జీ తెలుగు — ఉదయం:** 07-30 గోపురం, 08-00 సినిమా: తులసి, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: లౌక్యం.

**మా — ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: దొంగాట, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 సినిమా: జ్యోతి లక్ష్మీ, 05-30 ఒకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

**జెమిని — ఉదయం:** 06-00 టెలిషాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: స్నేహమంటే ఇదేరా, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: ఒక్కడు, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: కృష్ణగాడి వీర ప్రేమ గాథ.

**HBO — ఉదయం:** 06-00 బిఫోర్ సన్‌సెట్, 07-30 టీవీ స్పెషల్ : ద గాడ్‌ఫాదర్, 07-45 టీవీ స్పెషల్ : బ్లాక్ మాస్, 07-59 ఐరన్ మ్యాన్, 10-06 ఏజెంట్ కోడి బ్యాంక్స్ 2 : డెస్టినేషన్ లండన్, 11-55 అర్గో, మధ్యాహ్నం: 01-59 ఎస్కేప్ టు విక్టరి, సాయంత్రం: 04-04 గెట్ స్మార్ట్, 06-00 ద అకౌంటెంట్, రాత్రి: 08-00 ద డార్క్ నైట్ రైజెస్, 11-07 డీప్ బ్లూ సీ.



# బెట్టలో మొక్కజొన్న సంరక్షణ

వర్షాభావ పరిస్థితులు ఏర్పడినందున మొక్కజొన్న ఎండుతోంది. పలు రకాల వ్యాధులు సోకుతున్నాయి. మొక్కజొన్న సంరక్షణకు పాటించాల్సిన మెలకువలను మండల వ్యవసాయ అధికారి మాలతి సూచించారు.



ఎండిపోతున్న మొక్కజొన్న

వర్షాభావం వల్ల తేలిక నేలల్లో విత్తిన మొక్కజొన్న చేలలో ఆకులు ముడుచుకుంటున్నాయి. మొక్కలను కాపాడేందుకు.. లీటరు నీటికి 5 గ్రా. మల్టి-'కె' గానీ 20 గ్రాముల యూరియా గానీ కలిపి పిచికారి చేసుకోవాలి. దీంతో మొక్కజొన్న బెట్టను కొంతవరకు తట్టుకోగలుగుతుంది. ఈ విధానంతో కొన్ని రోజుల వరకు వర్షాభావ పరిస్థితులను అధిగమించే అవకాశం ఉంది.

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో మొక్కజొన్నను కాండంతొలిచే పురుగు ఆశిస్తుంది. దీంతో పంట నష్టపోయే ప్రమాదం ఉంది. వీటి పిల్లపురుగులు ఆకుల పైనుండే పత్రహరితాన్ని తింటాయి. తర్వాత ముడుచుకుని ఉన్న ఆకు ద్వారా కాండంలోపలికి చేరతాయి. ఈ ఆకులు విచ్చుకున్న తర్వాత పొడవాటి చిల్లులు లేదా చిన్న రంధ్రాలు ఆకులపై ఏర్పడతాయి. ఈ పురుగులు పెద్దవై పెరిగే అంకురాన్ని తినడం వల్ల మొగి ఎండిపోతుంది. దీని నివారణకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు ఎకరాకు 3 కిలోల చొప్పున మొక్కల సుడిలో వేయాలి లేదా మోనోక్రోటోఫాస్ ఎకరాకు 320 మి.లీ., 200 లీటర్ల నీటిలో కలిపి పైరుపై పిచికారి చేయాలి. – న్యూస్‌టుడే, శివ్వంపేట

# పశుపోషణలో పచ్చిమేతల ప్రాధాన్యం

రోజుకు ఒక పాడి పశువుకు 30-40 కిలోలు, సంవత్సరానికి 11-13 మెట్రిక్ టన్నుల పచ్చిమేత అవసరమవుతుంది. నీటి వసతిగల ఎకరా భూమిలో పండించిన పచ్చిమేత 5-6 పశువుల పోషణకు సరిపోతుంది. పశుగ్రాసాలను సాగు చేయడం వలన సంవత్సరం పొడవునా పచ్చిమేత లభ్యమవడమే కాక దాణా ఖర్చు గణనీయంగా తగ్గుతుందని పశువైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు.

**పాల ఉత్పత్తి సామర్థ్యం..** జన్యుపరంగా మేలైన జాతితో పాటు 60 శాతం వరకు మేపుపై ఆధారపడి ఉంటుంది. పోషక విలువలతో కూడిన పశుగ్రాసాన్ని పశువుకు అందిస్తే అధిక పాల దిగుబడులు వస్తాయనిపొందవచ్చునని చెప్పారు.

**పచ్చిమేత ప్రాముఖ్యత:** పశుగ్రాసాల్లో పశువుకు కావలసిన విటమిన్-ఎ, విటమిన్-ఇ, కాల్షియం, భాస్వరం లాంటి ఖనిజ లవణాలు, కొవ్వు పదార్థాలు, పిండి పదార్థాలు, మాంసకృత్తులు సమృద్ధిగా లభ్యమవుతాయి. పశువులకు మంచి పోషక విలువలు కలిగిన పశుగ్రాసాలను మేపటం వలన వ్యాధి నిరోధక శక్తి పెంపొంది ఆరోగ్యంగా ఉంటూ వ్యాధుల బారిన పడవు. పాల ఉత్పత్తి 20-25 శాతం వరకు పెరుగుతుంది. దీంతో రైతుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయి. పునరుత్పత్తి సామర్థ్యం సక్రమంగా ఉంటుంది. పశువులు సకాలంలో ఎదకు వచ్చి చూలు కడతాయి. ఈతల మధ్య వ్యవధి తగ్గుతుంది. సంవత్సరానికి ఒక లేగదూడ, 10 నెలలు పాలు పొందే అవకాశముంటుంది. ఈనిన పశువులు 90 రోజులలో ఎదకు వచ్చి చూడి కడతాయి. లేగదూడలు రోజుకు 500 గ్రాముల చొప్పున బరువు పెరుగుతాయి. పడ్డలు, పెయ్యలు త్వరగా పెరిగి ఎదకు వచ్చి చూలు కడతాయి. పశువులు ఆరోగ్యంగా, బలిష్టంగా ఉండి చక్కటి పని సామర్థ్యం కలిగి ఉంటాయి.

### పచ్చిమేత రకాలు

**ధాన్యపు జాతి:** జొన్న, సజ్జ, మొక్కజొన్న, హైబ్రిడ్ నేపియర్, పారాగడ్డి, ఏపీబీయన్-1, ఏపీబీయన్-2, కో-3, కో-4.

**కాయజాతి:** పిల్లిపెసర, జనుము, అలసంద, లూసర్న్, బర్సీమ్, హెడ్జ్‌లూసర్న్, సిరాట్రో, స్టైలోలు ప్రధానమైనవి.

**పశుగ్రాసంగా ఉపయోగపడే చెట్లు:** సుబాబుల్, ఆవిశ, దిరిసెన, రావి, మర్రి, నల్లతుమ్మ మొదలైనవి. ఈ చెట్ల ఆకులు పశువులకు పుష్టికరమైన ఆహారం సమకూరుస్తాయి. పచ్చిమేత కొరతగా ఉన్నప్పుడు ఆకులను ఎండుమేతలో కలిపి పెడితే పాల దిగుబడి తగ్గదు.

**నిల్వ చేసుకోవడం:** పచ్చిమేతను ఎండపెట్టి కుప్ప వేసుకొని నిల్వ చేసుకోవచ్చు. పాతర వేసి మాగుడు గడ్డిగా నిల్వ చేసుకోవచ్చు.

**పచ్చిమేతల సాగు:** పశుగ్రాసాల్ని వర్షాకాలంలో అనువైన సమయంలో పెద్దఎత్తున సాగు చేసి 'హే'రూపంలో గాని, సైలేజి రూపంలో గాని నిల్వ చేసుకుని పశుగ్రాసం కొరత సమయంలో వాడుకునే వీలుంటుంది.

**పచ్చిమేత వాడే విధానం:** పచ్చిమేతను చాఫ్‌కట్టర్‌తో గాని కొడవలితో గాని 1 అంగుళం సైజు ముక్కలుగా కత్తిరించి మేపాలి. ముక్కలు చేసిన పశుగ్రాసాన్ని పశువులు ఇష్టంగా, పూర్తిగా తింటాయి. వృథా కాదు. పచ్చిమేతలో భాగంగా ధాన్యపుజాతి గ్రాసాల్ని కలిపి మేపితే పాల దిగుబడులు పెరుగుతాయి.

**జాగ్రత్తలు:** విత్తిన 15 రోజుల్లోపు జొన్నజాతి పశుగ్రాసాలను, వాడిపోయిన, పూర్తిగా ఎదగని లేత గడ్డిని పశువులకు మేపకూడదు. ఈ గ్రాసాన్ని తిన్న పశువులు నోటి, ముక్కు నుండి స్రావాలతో, అపస్మారక స్థితిలోకి పోయి చనిపోతాయి.